తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
23 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ విద్య అందించడమే లక్ష్యం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**చందుర్తి( జనంసాక్షి ):**

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సనుగుల గ్రామంలో బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ డే వేడుకల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం గత విద్యా సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను అభినందించి వారికి ప్రశంస పత్రాలు అందజేసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు వారి తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆరవ తరగతి వెళ్తున్న క్రమంలో వారికి పట్టాలను అందజేయడం పట్ల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులకు ఒక నూతన ఉత్తేజం లభిస్తుందని గ్రామంలో మరింత మంచిగా చదివి వారి ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకుని విద్యా వ్యవస్థలో పెను మార్పులకు స్వీకారం చుట్టారని తెలిపారు. విద్యార్థులకు ఒకే రకమైన భోజనం అందజేయాలని కామన్ డైట్ మెనూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాస్మోటిక్ చార్జీలను డైట్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. చిన్నారులకు పోషకాహారంతో భోజనం పెట్టాలని ఉదయం టిఫిన్లు ప్రారంభించి మధ్యాహ్నం పోష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి జూనియర్ కాలేజీలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తరహాలో రానున్న రోజుల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. పేద విద్యార్థులు కూడా ఉన్నత విద్యను చదవాలని ఉద్దేశంతో పాత ఐటిఐ స్థానంలో అడ్వాన్స్ టెక్నాలజీస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా సాంకేతిక విద్య మన ప్రాంతంలో లభించి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి సులభతరం అవుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతినిత్యం ఒకరోజు పారిశుద్ధ్యం, ఒకరోజు విద్య, ఒకరోజు రైతు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయాన రవీంద్ర భారతిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారిని ఘనంగా సత్కరించారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుండే గొప్ప భవిష్యత్తులు ఆవిర్భవిస్తాయని, సనుగుల ప్రాథమిక పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పట్ల ఉపాధ్యాయ బృందాన్ని విప్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటి రెడ్డి

**కరీంనగర్ బ్యూరో / కరీంనగర్ రూరల్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):**

కరీంనగర్ రూరల్ మండలం నగునూరు, ఏలబోతారం, చామన్ పల్లి, బహదూర్ఖాన్ పేట్, దుబ్బపల్లి, చర్లభూత్కూర్ గ్రామాల్లో బుధవారం రోజు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని నరేందర్ రెడ్డి తెలిపారు. గత వారం రోజులుగా ధాన్యం వస్తుందని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వెంటనే తూకం ప్రారంభించి మిల్లులకు ధాన్యం తరలించే వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో ఏపీఎం రామ్మోహన్, పిఎసిఎస్ సిఈవో రమేష్, సిసి లు రాజేశం, కృష్ణ, అశోక్ ఆయా గ్రామాల సర్పంచులు సాయిల్ల శ్రావణి, తప్పట్ల రాజు, బోగొండ అయిలయ్య, గుర్రంసంధ్య తిరుపతి రెడ్డి, మోతె ప్రశాంత్ రెడ్డి, కూర నరేష్ రెడ్డి, సుద్దాల కమలాకర్, బొద్దుల విజయ లక్ష్మి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటలు మంచినీటి సరఫరాకు సన్నాహాలు

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :**

త్వరలో నగరమంతా 24 గంటల మంచి నీటి సరఫరా ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నట్లు రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ వెల్లడించారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా మేయర్ మహంకాళి స్వామితో కలిసి 59 వ డివిజన్ అశోక్ నగర్ , గాంధీ నగర్ , మార్కండేయ కాలనీ ప్రాంతాలలో బుధవారం పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రామగుండం లో రోజు విడిచి రోజు మాత్రమే సరఫరా జరుగుతుండగా తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి రోజూ ఇస్తున్నామని అన్నారు . నిండు వేసవిలోనూ నీటి కొరత రాకుండా సరఫరా జరుగుతున్నదని అన్నారు. ప్రతి ఇంటికి నిరంతరాయంగా నీటి సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. నీటి పైప్ లైన్ లలో లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీ ల వద్ద మంచి నీటి సరఫరా పైప్ లైన్ లలో లీకేజీలు ఏర్పడినప్పుడు మరింత అప్రమత్తంగా ఉండి వెంటనే అరికట్టాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ కలుషిత నీరు పైప్ లైన్లలోకి చేరకుండా నివారించాలని అన్నారు. తన పర్యటనలో భాగంగా మార్కండేయ కాలనీ లోని ఒక విద్యా సంస్థ వద్ద చుట్టు ప్రక్కల వారు చెత్త వేయయడాన్ని గమనించి అలాంటి చోట్లలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరు విద్యా సంస్థ నిర్వాహకులకు అవగాహన కల్పించి పరిసరాలన్నీ దత్తత తీసుకొని రోజూ సానిటేషన్ వారే చేసేలా ప్రేరేపించాలని అన్నారు. నగరం శుభ్రంగా, సుందరంగా మిగతా 7లో



## రైతులకు మేలు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**అంతర్గాం, జనంసాక్షి :**

గుంటూరు పల్లి గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని అన్నారు. రైస్ మిల్లులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. వరి పండించిన రైతులెవరు అధైర్య పడవద్దని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలుపు దోపిడి చేశారని 15 కిలోల నుండి 20 కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయని అలాంటివి ఏవి లేకుండా నేడు ఒక్క గింజ కూడా కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు. రైతులు ఎవరు ఆధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులోఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు

**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** విద్యార్థులంతా సమ్మర్ హాలిడేస్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ లో ఒంటిపూట బడులు నడుస్తున్నాయి. అకడమిక్ కేలండర్ ప్రకారం. ఈ నెల 24 నుంచి వేసవి సెలవుల ను పాఠశాల విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది, ఈ సంవత్సరం మార్చి నెల మొదటి వారం నుంచే ఎండల తీవ్రత అధికంగా ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ముందుగానే ఈ వేసవి సెలవులను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇస్తున్న ట్లు ప్రభుత్వం తెలిపింది. దీంతో విద్యార్థులకు ఏకంగా 48 రోజులపాటు సెలవులు లభించనున్నాయి. జూన్ 12 నుంచి స్కూళు తిరిగి ప్రారంభం అవుతా యి. అంటే జూన్ 12 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది. వేసవి సెలవులు ప్రకటించడంతో పిల్లల చదువుల కోసం పట్టణాల్లో ఉంటున్న వారు. సొంతూరి ప్రయాణానికి రెడీ అవుతున్నారు. ఎండల నేపథ్యంలో ముందుగానే సెలవులు ప్రకటించడం పట్ల విద్యా ర్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం చివరి రోజులోపు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, విద్యాశాఖ సూచించింది, మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకూడదని విద్యార్థులకు వివరించా లని తెలిపింది,వేసవి సెలవుల్లో పిల్లలు సముద్రం, నదులు, చెరువులు, సరస్సులు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్య వేక్షణ ఉండేలా చూడాలని పేర్కొంది.



# రైతును రాజుగా చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండల పరిధిలోని ముస్తాబాద్, మొరయిపల్లె, చిప్పలపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ తలారి రాణి నర్సింలు ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మొరయిపల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్, చిప్పలపల్లి సర్పంచ్ మాచెట్టి లచ్చయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రాగం నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏ ఏ ఓ లు, ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు రైతులు పాల్గొన్నారు



# ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శిగా కొంకటి శ్రీనివాస్ నియామకం



**గోదావరిఖని, జనంసాక్షి :** కార్మిక సంఘం (ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శిగా కొంకటి శ్రీనివాస్‌ను నియమిస్తూ సంస్థ చీఫ్ జనక్ ప్రసాద్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారంలో శ్రీనివాస్ చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల హక్కుల కోసం ముందుండి పోరాడాలని ఆయన పేర్కొన్నారు. సంస్థ యాజమాన్యంతో సమన్వయం చేసుకుంటూ కార్మికుల సమస్యలకు స్థిరమైన పరిష్కారాలు చూపే దిశగా కృషి చేయాలని జనక్ ప్రసాద్ కోరారు. కొంకటి శ్రీనివాస్‌కు విశాలమైన కార్మిక ఉద్యమ అనుభవం ఉంది. ఆయన గతంలో యూత్ కాంగ్రెస్‌లో సేవలందించడంతో పాటు, ఐఎన్‌టీయూసీలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించారు. సేఫ్టీ కమిటీ సభ్యుడిగా, ఎస్సీ-ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, అలాగే సోషల్ జస్టిస్ విభాగంలో జాతీయ స్థాయిలో కూడా కీలక బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకంపై శ్రీనివాస్ స్పందిస్తూ, తనపై నమ్మకం ఉంచిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తూ, ఐఎన్టియుసి బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీకి చెందిన పలువురు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సెంట్రల్) ఎన్.నరసింహారెడ్డి, పి.ధర్మపురి, కావేటి సమ్మయ్య, జెట్టి శంకర్రావు, జనరల్ సెక్రెటరీ అనుగు రవీందర్ రెడ్డి, ఆర్ జీ.వన్ వైస్ ప్రెసిడెంట్ కే. సదానందం, జనరల్ సెక్రెటరీ అక్రమ్ పాష తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ నిరసన

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి డిమాండ్

**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మండల బీజేపీ నాయకులు ముస్తాబాద్‌లో బుధవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, తమిళనాడు ఎన్నికల సందర్భంలో బీజేపీపై విమర్శలు చేస్తూ ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీను ఉద్దేశించి అనుచిత పదజాలం ఉపయోగించారని విమర్శించారు. దేశ ప్రజల మద్దతుతో వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికైన నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. ఇటీవల బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపించారు. ఖర్గే వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ అంశంపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, చిట్నీని శ్రీనివాస్ రావు, చికోటి మహేష్, దీటి సత్తయ్య, పున్నం అనిల్, ఓరగంటి సత్యం తదితరులు పాల్గొన్నారు



# కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి

**కమ్మర్పల్లి ఏప్రిల్ 22(జనంసాక్షి )** కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,గ్రామ సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి సూచించారు. బుధవారం రోజున హాసకొత్తూరు గ్రామంలో ఐకెపి మహిళా క్రాంతి పథకం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలని ప్రారంభించడం జరిగింది.రైతులందరూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని కోరారు.గత మూడు సంవత్సరాల నుండి గ్రామంలో కొనుగోలు కేంద్రం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతుల పరిస్థితి తెలుపగా బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారాని ఈ సందర్భంగా సునీల్ రెడ్డి కి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్,వైస్ చైర్మన్ సుంకేట బుచ్చాన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, సీసీ అలేఖ్య వివో అధ్యక్షులు సిఏలు వార్డ్ సభ్యులు శ్రీనివాస్, సృజన,రాణి,నర్సయ్య,నాయకు లు ప్రవీణ్,లింబాద్రి,శ్రీకాంత్, రఫీ,దేవాయి,రాజేశ్వర్,క్రాంతి, రాకేష్,విశాల్,విట్టల్,రమేష్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచులకు నిధుల వినియోగంపై అవగాహన సదస్సు

**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లచ్చులు అధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై బుధవారం సర్పంచులకు, కార్యదర్శులకు ఎంపిడిఓ లచ్చాలు ఆధ్వర్యములో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల్లో వివిధ రకాల గ్రాంట్లపై టైడ్ గ్రాంట్లు, అన్ టైడ్ గ్రాంట్లపై సర్పంచులకు డిపిఎం స్వామిక్లుప్తంగావివరించారు. ఈకార్యక్రమములో,డిపిఎం స్వామి, ఎంపిఒ వాజీద్,ఆయా గ్రామాల సర్పంచులు,కార్యదర్శులు ఈ పంచాయతీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలుశిక్ష

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు.వారిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ఎదుట హాజరుపరచగా, ఇద్దరికి రూ. 4,000 చొప్పున జరిమానా విధించారు. అదేవిధంగా ఒక వ్యక్తి రెండోసారి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడినందున న్యాయమూర్తి ఆయనకు 3 రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని,అలా నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే రాంగ్ రూట్‌లో వెళ్లకూడదని,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మహిళలకు స్వయం ఉపాధి కొరకే కుట్టుమిషన్ కేంద్రాలు

**○ మహిళాభివృద్ధి శ్రీధర్ బాబు లక్ష్యం ○ మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్**



**మంథని, ( జనంసాక్షి ) :** మంథని నియోజకవర్గ పరిధిలోని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో చైర్మన్ ముసుగుల సయేందర్ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ తో కలిసి కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతాల్లోని మహిళలు ఉపాధి హామీ కోల్పోయిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రి శ్రీధర్ బాబు మహిళల కొరకు ఈ పథకం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో శిక్షణ పొందినవారికి రాబోయే రోజుల్లో చక్కటి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు కుట్టే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలో మూడు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం అయిందని ఇందులో శిక్షణ తీసుకుంటున్నవారికి భోజన సౌకర్యంతో పాటు మధ్యాహ్నం టీ స్నాక్స్ కూడా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ పేద ✓రిక నిర్మూలన సంస్థ, అలీప్ ఆధ్వర్యంలో మహిళల స్వాలంబన కొరకు ఈ పథకం ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మారుపాక నిహారిక, పోతరవేణి రజిత, జంబోజు శ్రీమతి, అలెప్ డైరెక్టర్ రమాదేవి, ఎంఎస్ఎంఈ తెప్పెల రజిత, వి దేవిక, సిఏ లావణ్య, ఆర్పి లు శ్యామల, స్రవంతి, లక్ష్మీదేవి కే రజిత లు పాల్గొన్నారు.




# సమ్మె ప్రభావం..

## మంథనిలో డిపో కే పరిమితమైన ఆర్టీసీ బస్సులు

**మంథని, (జనంసాక్షి) :** ఆర్టీసీ కార్మికుల సమ్మెతో పెద్దపల్లి జిల్లా మంథనిలో బుధవారం ఆర్టీసీ బస్సులు డిపోకు పరిమితమయ్యాయి. మంథని డిపోలో మొత్తం 54 బస్సులు ఉండగా, ఇందులో 21 అద్దె బస్సులున్నాయి. ఉదయం 8 గంటల వరకు 5 ప్రైవేట్ బస్సులు మాత్రమే వివిధ ప్రాంతాలకు వెళ్లాయి. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రైవేట్ బస్సులను నడిపిస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా డిపో వద్ద మంథని సీఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఛత్రపతి శివాజీ యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఆవరణలో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో అంబలి, చలివేంద్రం, చల్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏడాది నిర్వహించే ఈ సేవా కార్యక్రమం ఈసారి కూడా కొనసాగించడంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తమైంది. గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ నర్సింగ్ రాజుల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అంబలి పంపిణీ కార్యక్రమాన్ని కీర్తిశేషులు తాటికొండ సుదర్శన్, తాటికొండ వీరచారి జ్ఞాపకార్థంగా తాటికొండ రమేష్ బాబు నిర్వహించారు. సేవా కార్యక్రమానికి సహకరించిన రమేష్ బాబు, వారి కుటుంబ సభ్యులకు ఛత్రపతి శివాజీ యువసేన తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఎండల తీవ్రతలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ కార్యక్రమం మానవతా విలువలకు నిదర్శనంగా నిలుస్తోంది.



## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లు అందించిన సర్పంచ్

**ముస్తాబాద్ ఏప్రిల్ 22( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం రామలక్ష్మి ణపల్లె గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లు అందించిన గ్రామ సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఉదయం ఎండ రాక ముందు పని పూర్తిచేసి ఇంటికి చేరుకోవాలి ఎండ దెబ్బ తాకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఓఆర్ఎస్ పాకెట్లు, మంచినీళ్లు, చల్ల పాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలి ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాక రామస్వామి, గ్రామపంచాయతీ పాలకవర్గం ఉపాధి కూలీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పోషణ పఖ్వాడా, అన్న ప్రసన్న కార్యక్రమం

**మల్లాపూర్, ఏప్రిల్22 (జనంసాక్షి)**
మండలలో సాతారం గ్రామం లో అంగన్వాడీ కేంద్రం 1,2 ల లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పఖ్వాడా, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన శిశువుకుమొదటి 1000 రోజుల్లో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించడానికి గర్భిణీ స్త్రీలు , పాలిచ్చే తల్లులు మరియు సంరక్షకులతో కమ్యూనిటీ సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమము లో గ్రామ సర్పంచ్ పోతావేణి నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ బేతి జగన్ , కార్యదర్శి వినోద్, మాజీ ఎంపిటిసి కొప్పెర నడిపి హనుమంతు, ప్రధానోపాధ్యాయులు భూమేశ్వర్ మరిము అంగన్వాడీ టీచర్ లు మమత రాణి, అన్నపూర్ణ, ఎమ్, ఎల్ హెచ్ పి సరిత ఏఎన్ఎం హేమలత, ఆశ వర్కర్లు లత, రాజేశ్వరి, గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో గ్రామ సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ములకలపల్లి, కమాన్ పూర్, సిద్దిపల్లి, నాగారం, పేరపల్లి, గుండారం, రాజపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను.. అలాగే జూలపల్లి, రొంపికుంట, గొల్లపల్లి గ్రామాల్లో సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని రైతులందరూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని వారు రైతులకు ఈ సందర్భంగా సూచించారు.

## మన బడి - మన బాధ్యత

**కథలాపూర్, ఏప్రిల్ 22(జనం సాక్షి )**
కథలాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల తక్కళ్లపెల్లి మరియు ఇప్పపల్లి లోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ని ప్రైవేట్ పాఠశాలకు పంపుతున్న తల్లిదండ్రులతో మీటింగ్ ఏర్పాటు చేసి నర్సరీ నుండి విద్యార్థులను మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలపడం జరిగినది.
అందులో భాగంగా నా బాధ్యత గా మొదటి అడ్మిషన్ గా ఇప్పపల్లి గ్రామ సర్పంచ్ అయిన నేను నా కుమారుడి నీ అడ్మిషన్ చేయించడం జరిగినది.అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో తక్కళ్లపెల్లి సర్పంచి రాజగంగారాం మరియు లింగగౌడ్ పాలకవర్గం గ్రామ ప్రజలు పాలుగోన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల మంత్రి జోక్యం చేసుకోవాలి

**○సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్**



**మంథని, ( జనంసాక్షి ) :**
ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఆర్టీసీ కార్మికులు రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. కాగా బుధవారం మంథని ఆర్టీసీ డిపో కార్మికులు విధులు బహిష్కరించి గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఆర్టీసీ కార్మికుల ఇతర సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టి మంత్రి వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమ్మె విషయంలో జోక్యం చేసుకొని ఆర్టీసీ సంఘాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే ఆర్టీసీ యాజమాన్యం సమ్మెను విచ్చినం చేయడానికి ప్రయత్నం చేస్తుందని శిక్షణలేని డ్రైవర్లతో బస్సులు నడిపించడం వల్ల బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఏ బస్సు ప్రమాదానికి గురైన ఆర్టీసీ యాజమాన్యం ,ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ పెద్ద సంక్షేమ రంగమని గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణాలు చేస్తున్నారని ఇలాంటి సేవా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరి పైన ఉందని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసి ఆర్టీసీని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డును యథావిధిగా కొనసాగించాలి

## బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి రామగుండం ఏరియా వన్ పరిధిలోని జీడీకే.1వ గని ఆవరణలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ( బిఎంఎస్ )ద్వార సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బి ఎం ఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి పాల్గొని మాట్లాడుతు సింగరేణి సంస్థలో నిరంతరం కొనసాగిన కార్పోరేట్ మెడికల్ బోర్డు విషయంలో స్తబ్దత ఏర్పడటంతో కార్మికులు నిరాశతో ఉన్నారని, యాజమాన్యం, ప్రభుత్వం కుట్రపూరితమైన,కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడితే సంస్థలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులు ఆందోళనలకు, పోరాటాలకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కారుణ్య నియామకాలు..మెడికల్ బోర్డు ద్వారా పొందిన వేలాది ఉద్యోగాలు కార్మికులు కార్మికులు పొందారన్నారు. కీలక భూమిక పోషిస్తున్న సింగరేణి కార్మికులు సైన్యంతో సమానమని ప్రభుత్వాలు, యాజమాన్యాలు గుర్తించాయని, అయినప్పటికీ ప్రభుత్వాలు మారిన యాజమాన్యం వైఖరి హక్కును కొనసాగించే విధంగా ఉండాలని సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు బలంగా డిమాండ్ చేస్తున్నారన్నారు. సింగరేణి సంస్థలో కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత కీలకమైన కార్పొరేట్ మెడికల్ బోర్డు గతంలో సమర్థవంతంగా పనిచేసి, కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలను అందించింది. ఈ బోర్డు ద్వారా ప్రత్యేక వైద్య పరీక్షలు, చికిత్సలు, ఆరోగ్య పర్యవేక్షణ వంటి సేవలు సమయానికి అందడంతో కార్మికుల ఆరోగ్య భద్రత మెరుగుపడింది.ఇటీవలి కాలంలో ఈ కార్పొరేట్ మెడికల్ బోర్డు కార్యకలాపాలు తగ్గడం లేదా నిలిపివేయబడడం వల్ల కార్మికులు ఎదురుచూస్తున్నారు సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది.సింగరేణి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకుని, గతంలో ఉన్న విధంగా కార్పొరేట్ మెడికల్ బోర్డును యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆరోగ్యం సంస్థ అభివృద్ధికి కీలకం అన్న విషయాన్ని గుర్తించి, నాణ్యమైన వైద్య సేవలు నిరంతరం అందేలా చూడాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు సింగరేణి వ్యాప్తంగా ఉధృతం చేస్తామని తెలిపారు. కార్మికులు ఆందోళన కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.చెన్న సతీష్ పిట్ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆ జీవన ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ , మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి, గంగిశెట్టి నరసింహులు, పుప్పాల నాగేంద్రప్రసాద్, కుమ్మరి నగేష్, మేడ అజయ్ కుమార్, వేముల శ్రీనివాస్, ఆకుల అనిల్ కుమార్, ఎం.రమేష్,ఉండ్రాల మహేష్,మనుపాటి ఎల్లయ్య,బానావత్ భాస్కర్ నాయక్, చిగురు లక్ష్మణ్, గొడుగు సమ్మయ్య, వేల్పుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి పార్టీ పోస్టర్ ఆవిష్కరణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి)** వేములవాడలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీ పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ నూనె మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 20 సంవత్సరాల క్రితం తెలంగాణ జాగృతి సంస్థను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ యువతకు, మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి కల్పించిందన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో బతుకమ్మను నెత్తిన పెట్టుకొని తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధించేవరకు అలుపెరుగని పోరాటం చేసిన ఆమె ఎదుగుదలను ఓర్వలేక సొంత బిఆర్ఎస్ పార్టీలో కొంతమంది కుటుంబ సభ్యులే అమెకు వెన్నుపోటు పొడిచారు.ఆమె చెయ్యని తప్పుకు ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఇరికించి ఐదు నెలలు అక్రమంగా జైలు పంపించి ఎలాంటి నోటీసులు లేకుండా బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను పరిశీలించిన ఆమె ప్రజల కోరిక మేరకు ఈనెల 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ లో నూతన పార్టీ ఆవిర్భావం చేయడానికి పూర్తి ఏర్పాట్లు చేశారన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి యువతి,యువకులు విద్యార్థులు,మహిళలు, రైతులు ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# అక్రమ నల్లమట్టి టిప్పర్లను పట్టుకున్న ఎమ్మార్వో

**నందిపేట్ ఏప్రిల్ 22 జనం సాక్షి;** నిజామాబాద్ జిల్లా నందిపేట, డొంకేశ్వర్ మండలాలు, అటు గోదావరి అవతల లోస్రా మండల లో ఎండాకాలం వచ్చిందంటే చాలు ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ తగ్గగానే రైతుల పేరిట నల్ల మట్టి దందా యదేచ్ఛగా ప్రతి సంవత్సరం సాగుతూనే ఉంటుంది. ఈ నల్ల మట్టి తరలింపు దూర ప్రాంతాలైన ఇతర జిల్లాల దాకా తరలించి బడాబడా వ్యాపారులు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా కాసులు సంపాదిస్తున్నారు. పది చక్రాల టరాసులతో అధిక లోడు వేసుకొని, విపరీతమైన వేగంతో నడుపుతూ మండల కేంద్ర మెయిన్ రోడ్డు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత సంవత్సరం కొండూరు రోడ్డులో ప్రయానిస్తున్న కొత్తూరు వ్యక్తికి అధిక వేగంతో టిప్పర్ ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి, అలాగే ఓవర్ లోడ్ తో వెళ్తున్న వాహనాల నుంచి పడ్డ నల్ల మట్టి వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, వెంటనే ఈ నల్ల మట్టి అక్రమ దందాకు అడ్డుకట్టు వేయాలని, ఎస్సారెస్పీ అనుమతులు లేని వాహనాలపై కేసులు నమోదు చేయాలని, ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సంతోష్ రెడ్డిని వివరణ కోరగా ఈరోజు ఉమ్మెడ వైపు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నల్ల మట్టి తరలించే 11 వాహనాలను పట్టుకోవడం జరిగిందని, వారికి ఎటువంటి అనుమతులు లేవని, వారిపై ఒక్కొక్క వాహనానికి పదివేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని, ఎస్సారెస్పీ అనుమతులు తప్పనిసరి అని, అనుమతులే కాకుండా ఓవర్ లోడ్, అధిక వేగంతో నడిపిన కానీ కేసులు చేస్తామని హెచ్చరించారు.



# మామిండ్ల అంజన్న గృహప్రవేశానికి హాజరైన నాయకులు

**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిండ్ల ఆంజనేయులు నూతన గృహప్రవేశానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సర్పంచులు, ప్రభుత్వ అధికారులు పత్రిక విలేకరులు గృహప్రవేశానికి హాజరయ్యా.



# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**రుద్రంగి ఏప్రిల్ 22 (జనం సాక్షి)** మండలంలోని ఉమ్మడి మానాల పరిధిలోని కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం తాసిల్దార్ పుష్పలత మరియు అధికారులు,ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చింతామణి తండా సర్పంచ్ సింధుజ గంగాధర్,అడ్డ బోర్ తండా సర్పంచ్ మంజుల రాజు, వీరుని తండా సర్పంచ్ మంజుల రాజు,రూపులనాయక్ తండ సర్పంచ్ జవహర్ లాల్,దేగావత్ తండ సర్పంచ్ సరిత తిరుపతి,బడి తండా సర్పంచ్ రామ్ దాస్, సర్పంచ్ తండా నరహరి మానాల సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్, మండల అధ్యక్షుడు తూమ్ జలపతి,జక్కు మోహన్, లక్కాకుల రమేష్, గురుదాస్,జక్కు వంశీ,అశోక్,మదన్,బలరాం తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ పహారాలో నడిచిన బస్సులు



**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** రాష్ట్ర ప్రభుత్వంతో టీ,ఎస్, ఆర్టీసీ జేఏసీ జరిపిన చర్చలు విఫలం కావడంతో ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మెకు వెళ్లడం జరిగింది. సిరిసిల్లలోని ఆర్టీసీ జేఏసీ కార్మికులు ఉదయం ఆర్టీసీ డిపోకు చేరుకుని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి 2021-25 వేతన సవరణ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమాన హక్కులు కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం తాత్కాలిక డ్రైవర్,కండక్టర్ లతో నడిపిస్తున్న బస్సులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి స్థానిక న్యూ బస్టాండ్ వద్దకు చేరుకుని యధావిధిగా బస్సులు నడిచేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధ్యమైనంత మేరకు పూర్తిస్థాయిలో బస్సులు నడిచేలా చూస్తానని ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి బట్టల పంపిణీ



**మంథని, ( జనంసాక్షి ) :** మంథని మున్సిపల్ పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పట్టణ శుభ్రతలో పారిశుద్ధ్య సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పోతన వేణి శ్రీలత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# నిత్యం తాగునీరు సరఫరా చేయాలి

○ఈ వేసవిలో ఎక్కడా ఇబ్బంది రానీయవద్దు

○తాగునీరు సరఫరా, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

○జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 22 (జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో, అన్ని గ్రామాల్లో తాగునీరు నిత్యం సరఫరా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో జిల్లాలో తాగునీరు సరఫరాపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ పబ్లిక్ హెల్త్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీలు, అన్ని మండలాల వారీగా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా లక్ష్యం, ఎంత సరఫరా అవుతుంది, స్థానికంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, మిషన్ భగీరథ ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీరు సరఫరా కోసం ఇంకా ఏమి కావాలో ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటీ, గ్రామాల్లో తాగునీరు సరఫరా, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి నేపథ్యంలో రానున్న 45 రోజులు చాలా కీలకమని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా లక్ష్యం మేరకు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డు, విలీన ప్రాంతాలు, అన్ని మండలాల్లోని గ్రామాలు, చివరి ప్రాంతాలకు నీరు సరఫరాలో ఎక్కడా ఇబ్బంది రాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. నీటి టాంక్ లు, పైప్ లైన్ లలో లీకేజీ లేకుండా చూడాలని, ఇన్ టెక్ వెల్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లలో మోటార్లు ఎప్పుడూ నడిచేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్ట్ లో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. నీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు వస్తే స్థానికంగా ఉన్న వనరులను వినియోగించాలని తెలిపారు. నీటిని రోజూ క్లోరినేషన్ చేయించాలని, ప్రతి పది రోజులకు ఒకసారి నీటి టాంక్ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. అమృత్ పథకం కింద జిల్లాలో మొదలు పెట్టిన ఓ హెచ్ ఎస్ ఆర్ ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. గడువులోగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికార యంత్రం దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇట్టి సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ అమరేందర్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**మల్లాపూర్, ఏప్రిల్ 2 (జనంసాక్షి)** మండలంలోని సిరిపూర్ గ్రామములో ఉపాధి హామీ కూలీలకు మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున మజ్జిగ ప్యాకెట్స్ నీ పంచటం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నల్లబాబు రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండ తీవ్రత ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు మజ్జికలు పంపిణీ చేసి మరియు వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని తగు ఏర్పాట్లు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమా నాగార్జున, పెంట శ్రీనివాస్, కోట సత్యం,గడ్డం శ్రీధర్, ఏలేటి అంజన్న, ఏనుగు రవి,ఇప్ప గంగారెడ్డి, మాధవరెడ్డి, రాజునాయక్, రాజేందర్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మల్లిఖార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం



**చందుర్తి ( జనంసాక్షి ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై నిరసనగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొకిలె విజేందర్ ఆధ్వర్యంలో బుధవారం మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మల్లికార్జున్ ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఖర్గే ప్రధాని మోదీని ఉద్దేశించి రాజకీయ ఉగ్రవాది అని వ్యాఖ్యానించారని,ప్రధానిని ఉగ్రవాదితో పోల్చడంపై మల్లికార్జున్ ఖర్గేకు, కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా బీజేపీ నాయకులు నినాదాలు చేస్తూ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఖర్గే వ్యాఖ్యలు సమంజసం కాదని ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు పేరుక గంగరాజు, మర్రి మల్లేశం, ఉపాధ్యక్షులు గడిగొప్పుల జీవన్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు పాటి సుధాకర్, మర్రి రాజు,చర్ల పల్లి మహేష్, బూత్ అధ్యక్షులు సిరికొండ తిరుపతి, తోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తనుగుల చెక్ డ్యాం పనులను త్వరితగతిన పూర్తి చేయండి..

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరిన ప్రణవ్..
### త్వరలో పనులు చేపడతామని మంత్రి హామీ..



**జమ్మికుంట, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** జమ్మికుంట మండలంలోని రైతులకు సాగు నీరు అందించే గుంపుల – శంభుని పల్లె గ్రామాల పరిధిలోని తనుగుల చెక్ డ్యామ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సచివాలయంలోని వారి ఛాంబర్ లోహుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కలిసి విన్నవించారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయా గ్రామాల రైతులకు సాగు నీటి విషయంలో ఇబ్బందులు కలగకుండా చాలా ఉపయోగపడతాయని వారు తెలిపారు. దానికి సాను కూలంగా స్పందించిన మంత్రి త్వరలో పనులు మొదలు పెడతామని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ వెలుగులు ?

### ఉచిత కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు

### రాజన్న సిరిసిల్ల ఎస్ఈ వేణు మాధవ్ వెల్లడి



**గంభీరావుపేట ఏప్రిల్ 22 (జనంసాక్షి);** పిల్లల భవిష్యత్తు కు వెలుగులు నింపే అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం లో ఎన్పీడీసీఎల్ కీలక పాత్ర పోషిస్తోంది. రాజన్న సిరిసిల్ల సర్కిల్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు 1427 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేని కేంద్రాలను సర్వే చేపట్టి విద్యుత్ కనెక్షన్లు పథకం కింద ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం గంభీరావుపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు నెం. 02 , 09లకు 2 మీటర్లు మంజూరు చేసి ఏర్పాటు చేశామని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా మీటర్, మీటర్ బాక్స్ , సర్వీస్ వైర్ , ఎంసీబీ , స్విచ్ బోర్డు , ఎర్తింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని ఇవి పూర్తిగా ఉచితమని చెప్పారు. చిన్నారుల కోసం నిర్వహించే ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు సజావుగా సాగేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో గానో దోహదపడుతుందని తెలిపారు. విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించ గలుగుతున్నారని ఎస్ఈ వేణు మాధవ్ తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించండి

### మండలాల్లో అధికారులు సంయుక్త తనిఖీలు చేయండి: కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.

బుధవారం చిగురుమామిడి మండలం పీచుపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, కొత్తపల్లి మండలం మల్కాపూర్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగరావు, డీఎం రజనీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ఎటువంటి నష్టమూ వాటిల్లకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో తూకం, తేమయంత్రాలు సరిగ్గా పనిచేసేలా చూడాలని, ఎక్కడైనా మరమ్మతులకు గురైతే వెంటనే మరొకటి ఏర్పాటు చేయాలని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వీలైనంత మేర ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ కిట్లు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఏఎన్ఎం సేవలు అందుబాటులో ఉండాలని అన్నారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా ధాన్యం కొనుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తూ ప్రస్తుత యాసంగి కొనుగోళ్లకు అదేవిధంగా సన్నద్ధం కావాలని సూచించారు.

**ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలి**

మండలాల వారీగా ధాన్యం కొనుగోళ్లను మండల ప్రత్యేక అధికారులు, రెవిన్యూ, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని, కొనుగోళ్ల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ సమన్వయంతో కొనుగోలు పూర్తయిన ధాన్యం త్వరితగతిన మిల్లింగ్ కోసం వెళ్లేలా చూడాలని, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ధాన్యం కుప్పలు, రికార్డులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. యంత్రంతో ధాన్యంలోని తేమశాతం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని డీసీఎస్వోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐఎఫ్ టియు మద్దతు

**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7వేల బస్సులు ఉన్నాయని, ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించి జేబీఎం ప్రైవేటు సంస్థ ఆధీనంలో నడుస్తున్నాయని, ఇంతే కాకుండా ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పి ఆర్ సి చెల్లించాలి, కానీ ఇప్పటికి పది సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా చెల్లించాల్సిన పిఆర్సి చెల్లించకుండా గత నాలుగు నెలలుగా ఆర్టీసీ కార్మికులతో ఎలాంటి సంప్రదింపులు చేయకుండా ఆర్థిక దోపిడీకి పాల్పడుతుందని ఏఐఎఫ్ టు యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్ తెలిపారు. 10 సంవత్సరాల నుండి రావలసిన పిఆర్సి కనీసం ఒక దఫా అయిన చెల్లించాలని గత నాలుగు నెలలుగా ఆర్టీసీ కార్మికులు విన్నవించుకున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని రత్నకుమార్ పేర్కొన్నారు. అంతేకాకుండా స్త్రీలకు సంబంధించి మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం ప్రవేశపెట్టిన ప్రభుత్వం, బస్సులను పెంచే విషయంలో తన నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తుందన్నారు.ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రభుత్వ ఆధీనంలో తీసుకొని నడిపించాలనీ సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక బస్సు స్టాండల్లో డ్రైవర్లకు, కండక్టర్లకు, విశ్రాంతి గదులులేని దుస్థితిఉందనీ, ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికులకు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని ఆర్టీసీ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెను పరిష్కరించే చర్యలు తీసుకోవాలని అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏ ఐ ఎఫ్ టి యు )తెలంగాణ రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుందనీ తెలిపారు.సమ్మె విచ్ఛిన్నం కోసం కాంట్రాక్టు డ్రైవర్లు కండక్టర్ల కోసం పత్రిక ప్రకటనలు చేయడం, ప్రభుత్వ నీతిమాలినతనానికి నిదర్శనమని రత్నకుమార్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ప్రజాస్వామిక వాదులు, స్వచ్ఛంద సంఘాలు, ప్రజాసంఘాలు మద్దతు తెలుపాలని కోరారు.

## సిరికొండ మండలంలో నిజామాబాదు రూరల్ ఇంచార్జి బాజిరెడ్డి జగన్ పర్యటన

**సిరికొండ ఏప్రిల్ 22(జనం సాక్షి )** సిరికొండ మండలం తాటిపల్లి గ్రామంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బాజిరెడ్డి జగన్ అన్న గారు వ్యవసాయ రైతులకు కలవడం జరిగింది. మొన్న కురిసిన అకాల వర్షం మరియు వడ గండ్ల వాన వల్ల పంట పోలాల ధాన్యం నేల పాలు అవ్వడం జరిగింది,అక్కడ ఉన్న రైతులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు.దాదాపుగా 700 ఎకరాలకు పంట నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల వర్షానికి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని బాజిరెడ్డి జగన్ గారు త్వరలో అధికారులతో కలిసి మాట్లాడతానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్,మండల మాజీ వైస్ ఎంపీపీ తోట రాజన్న,గ్రామ ఉప సర్పంచ్ దేవేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మాలోత్ తిరుపతి,నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంజయ్,బానోత్ గోపాల్ నాయక్,భూషణ్ రెడ్డి,సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### ఏఎంసి చైర్మన్ తిరుపతి

**రుద్రంగి ఏప్రిల్ 22 (జనం సాక్షి)** రుద్రంగి మండలం ఉమ్మడి మానాల పరిధిలోని ఐకెపి మరియు ఫ్యాక్స్ సెంటర్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పరచిన ఐకెపి కొనుగోలు కేంద్రాలలోనే తాము పండించిన వరి ధాన్యాన్ని పోసి మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలోతాసిల్దార్ పుష్పలత, ఐకెపి సూపర్వైజర్ రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కొమ్ముల రవీందర్ రెడ్డి,గజల్ లాల్, మానాల సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్, గంగాధర్, రాజు, జవహర్ లాల్,కిషన్,తిరుపతి,రాజు, రాందాస్,నరహరి,మండల అధ్యక్షుడు తూమ్ జలపతి,జక్కు మోహన్,లక్కాకుల రమేష్, తిక్క భూమయ్య,గురుదాస్,జక్కు వంశీ, ఎర్రం రాజలింగం,అశోక్,మదన్,బలరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ నైపుణ్యాల ద్వారా మహిళా సాధికారత

### రామగుండంలో కంప్యూటర్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**గోదావరిఖని, జనంసాక్షి :** హెచ్ఆర్-సీఎస్ఆర్ చొరవ కింద, ఎన్టిపిసి రామగుండం అండ్ తెలంగాణ సంస్థల ఆధ్వర్యంలో దీప్తి మహిళా సమితి (డిఎంఎస్) సహకారంతో బ్లాక్-2లోని లైఫ్ స్కిల్ అకాడమీలో స్థానిక మహిళల కోసం కంప్యూటర్ శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని బుధవారం నిర్వహించారు.దీప్తి మహిళా సమితి గౌరవ అధ్యక్షురాలు రాఖీ సమత, డిఎంఎస్ సీనియర్ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సాధికారత కార్యక్రమానికి ఒక ఉజ్వలమైన ఆరంభాన్ని సూచిస్తూ, ఈ సందర్భంగా హెచ్ఆర్-సీఎస్ఆర్ అధికారులు, శిక్షకులు, ఉత్సాహభరితమైన శిక్షణార్థులు కూడా హాజరయ్యారు.రెండు నెలల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని 50 మంది కోసం రూపొందించారు. వారి డిజిటల్ అక్షరాస్యతను, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే దీని లక్ష్యం. ఈ పాఠ్యప్రణాళికలో డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ (డిసిఎ), ట్యాలీ మరియు జిఎస్టితో కూడిన డిసిఎ వంటి సర్టిఫైడ్ కోర్సులు ఉన్నాయి. ఇవి శిక్షణార్థులకు ఆచరణాత్మక మరియు ఉద్యోగాధారిత నైపుణ్యాలను అందిస్తాయి. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత, అభ్యర్థులు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలకు హాజరవుతారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ ఉపాధి శాఖ ద్వారా సర్టిఫికెట్లు అందజేయబడతాయి. తద్వారా వారి విద్యా అర్హతలు పటిష్టమై, మెరుగైన ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతుంది.ఈ కార్యక్రమం మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, సమ్మిళిత సమాజ అభివృద్ధి పట్ల ఎన్టిపిసి నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అధికారులు తెలిపారు.



## రామగిరి మండలం కల్వచర్లలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రామగిరి జనం సాక్షి :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని గొల్లపల్లి సొసైటీ వద్ద రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం (ఐకేపీ సెంటర్) ను కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గారు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాలా రాజు గారు హాజరయ్యారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, గొల్లపల్లి రైతులు, హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పూర్తిగా పొందవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం ద్వారా స్థానిక రైతులకు భారీగా ఉపశమనం కలుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## పెద్ద జయంతి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన డిఎస్పీ రఘుచందర్

**మల్యాల ఏప్రిల్ 22 (జనం సాక్షి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో మే10 వ తేదీ నుండి,12 తేదీ వరకు నిర్వహించే పెద్ద జయంతి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం డీఎస్పీ రఘు చందర్ ఆలయ ఈవో అంజన రెడ్డి తో కలిసి ఆలయ పరిసరాలు మాల విరమణ,కోనేరు, కళ్యాణకట్ట,పార్కింగ్ స్థలాలను,అన్నదాన సత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వేసవికాలం దృష్ట్యా తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలనిచలువ పందిళ్లను ఏర్పాటు చేయాలని,దీక్షా స్వాములకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని తెలిపారు.స్థానిక సిఐ నీలం రవి,ఎస్సై నరేష్,ఇంచార్జి డీఈ రఘునందన్,ఏఈఓ హరిహర నాథ్,సుపేరెండేంట్ లు సునీల్ చంద్రశేఖర్ లతో పాటుగా స్థానాచారి కపిందర్,ఉపప్రధాన అర్చక చిరంజీవి స్వామి ఉన్నారు.



## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** సిరిసిల్లలోని గోపాల్ నగర్ ప్రాథమిక పాఠశాలలో కిడ్స్ కార్నివాల్ 2026 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనసిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, పిల్లలు అన్ని రంగాల్లో ప్రతిభ చూపడానికి అవకాశం ఉందని, విజ్ఞులైన తల్లిదండ్రులు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. మండల విద్యాధికారి దూసరఘుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పర్యవేక్షణతో పాటు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కు అవకాశం ఉందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. పాఠశాలకు అన్ని వసతులు కల్పించేలా చూస్తామన్నారు.విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎర్రం వెంకట్రాజం, నంది శంకర్, బొప్పదేవయ్య,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# 24 గంటలు మంచినీటి సరఫరాకు సన్నాహాలు

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

ఉండాలంటే ప్రజలు , వివిధ వ్యాపార సంస్థల భాగస్వామ్యం తప్పనిసరని అన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలువల్లో పూడిక తీయించడానికి మేయర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఏండ్ల తరబడి పూడిక తొలగించకపోవడంతో చుట్టు ప్రక్కల దోమలు , ఈగలు , పందులు పెరుగుతూ అనారోగ్యకర పరిస్థితులు నెలకొని వ్యాధులు విజృంభిస్తున్న విషయం గమనించాలని అన్నారు. కాలువల్లో పూడిక తీత ఒక మహా యజ్ఞం లా చేపడుతున్నామని అన్నారు. ఇక ముందు కాలువలో చెత్త వేసే వారి ఫోటోలు తీసి నగర పాలక సంస్థ సిబ్బందికి ఇస్తే సదరు వ్యక్తులకు జరిమానా విధిస్తామని అన్నారు. మెప్మా ఆర్ పి లు , వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లు ఎఏ మేరకు ఇంటింటా అవగాహన కల్పించాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా రోడ్డు మీదకు వచ్చేలా ఇంటి ముందు కట్టిన మెట్లు , గద్దెలు తొలగించారు. పాత విధ్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డు లేకుండా మరో చోట కొత్త స్తంభాలు వేయాలని ట్రాన్స్ అధికారులకు మేయర్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త పైప్ లైన్లు వేసి ఇంటింటా నల్లా కనెక్షన్ వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య స్థానిక కార్పోరేటర్ బాలసాని తిరుపతి తో పాటు కార్పొరేటర్లు వడ్లూరి రవి, దాసరి సాంబ మూర్తి , ధూళికట్ట సతీష్ , తాళ్ళపెల్లి యుగంధర్, చిదురాల నాగరాజు నాయకులు కజంపురం రాజేందర్ , మారెల్లి రాజిరెడ్డి , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ రామన్ , టి పి ఎస్ నవీన్ , ఎ ఇ మీర్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## సబ్ స్టేషన్ పనులు వెంటనే ప్రారంభించాలి



**సిరికొండ,ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
వడగండ్ల వానకు పాటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రూరల్ ఇంచార్జీ బాజిరెడ్డి జగన్ అన్నారు.బుధవారం మండలంలోని తాటిపల్లి గ్రామంలో పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించారు.సుమారు 700 ఎకరాలకు పంట నష్టం జరిగిందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పై అధికారులకు నివేదికను సమర్పించారా..లేదా అని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని అని డిమాండ్ చేశారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్య సబ్ స్టేషన్ మంజురై శంకుస్థాపన చేసి సంవత్సరం గడిచిన నేటికి పనులు ప్రారంభం కాలేదని,ఎవరు అడ్డుకుంటున్నారో తెలుపాలని అన్నారు. గ్రామస్థులు అందరి సహకారంతో స్థలం ఎంపిక చేసి విద్యుత్ శాఖ అధికారులు స్థలాన్ని పరిశీలించి అనుకూలైమనదే అని నివేదిక తీసుకొని నేడు స్థలాన్ని మార్చుమనడం వెనకాల మర్మమేంటని ప్రశ్నించారు. గ్రామస్తులు తల ఇంత డబ్బులు పోగు చేసి రోడ్డు ఏర్పాటు చేశారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని,లేనిపక్షంలో గ్రామస్థులతో కలిసి సిరికొండ మండల కేంద్రంలో ధర్నాకు సిద్ధమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్,మండల వైస్ ఎంపీపీ తోట రాజన్న,గ్రామ ఉప సర్పంచ్ దేవేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మాలోత్ తిరుపతి, నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంజయ్,బానోత్ గోపాల్ నాయక్, భూషణ్ రెడ్డి,సతీష్ రెడ్డి, చలపతి, సాగర్, తిరుపతి , గంగాధర్, ప్రకాష్,రమేష్,మోహన్, రామ్ చందర్, లాల్సింగ్,శంకర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

## సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి

**మల్లాపూర్, ఏప్రిల్22 (జనంసాక్షి)**
మండలంలోని గొర్రెపల్లి గ్రామంలోముందస్తు బడిబాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ఉపసర్పంచ్ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయ బృందం తో కలిసి ఇంటింటా తిరిగి ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను తెలియజేసి విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ బడిలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మరియు నాణ్యమైన విద్య అందుతుందని అలాగే ప్రభుత్వము అందించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ తోటరాజు, పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి ముద్దం బాలచందర్,మరియు నాయకులు స్కూల్ టీచర్స్ స్కూల్ చేర్మెన్,మహిళ సంఘాలు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ జీవితం సార్థకమైంది

## జిల్లా విద్యాధికారి రాము



**మల్లాపూర్ ఏప్రిల్22(జనంసాక్షి)**
ఇంత మందివిద్యార్థులు ,తల్లిదండ్రులు గ్రామస్థులు జగదీశ్వర్ వ్యక్తిత్వం వృత్తి నిబద్దత గురించి చెపుతున్నారంటే ఒక వ్యక్తి జీవితం సార్థకమైనట్లేనని ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయుల వలన కేవలం ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి వ్యక్తిత్వ వికాసం తీర్చి దిద్దబడు తుందని. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రహించి ప్రభుత్వ పాఠశాలల పునర్వైభవానికి బాధ్యతా యుత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. మల్లాపూర్ మండలంలోని రాఘవపేట ఉన్నత పాఠశా లలో ఈ నెల 30 వ తేదీ ఉద్యోగవిరమణ పొందుతున్న నాంపల్లి జగదీశ్వర్ ఉద్యోగవిరమణ సన్మాన మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ,ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు , ఉపసర్పంచ్ మద్దెల నర్సయ్య, వార్డు మెంబర్లుఅమీనోద్దీన్ ,రాము, ల సుమయ్య ,విడిసి చైర్మన్ మల్లేష్,వివిధ సంఘాల జిల్లా భాధ్యులు ఆనందరావు ,అమర్నాథ్ రెడ్డి, సురేష్ ,గం గాధర్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ , రాంచందర్ రావు , ఆకుల శ్రీనివాస్ ,గట్టు శ్రీనివాస్ , లక్ష్మన్న, ఉపాధ్యాయులు రమణారావు, పురుషోత్తం, మధుబాబు ,ఉదయ్ కుమార్ ,రాజశేఖర్ ,శిరీష జగదీశ్వర్ కుటుంబ సభ్యులు ,బంధు మిత్రులు ,పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగదీశ్వర్ సేవలను కొనియాడారు.



# విద్యార్థులు భవిష్యత్తులో తారాస్థాయికి చేరుకోవాలి

## ఎంసీఎస్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఉపాధ్యాయులు కొనసాగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి అన్నారు. సిరిసిల్ల వెంకంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వ పాఠశాల పట్ల ఆదరణను పెంచేలా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కంటే మెరుగైన విషయ పరిజ్ఞానాన్ని అందించి విద్యార్థులను ఉపాధ్యాయులుగా, జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యను అందించడం జరుగుతుందని, అంతేకాకుండా యూనిఫామ్ ఉచితంగా నోట్ బుక్స్ అందిస్తున్నారని చక్కటి ఉద్యోబోధన చేస్తున్నారని అన్నారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలను తక్కువ భావనతో చూడకుండా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో తారాస్థాయికి చేరుకోవాలని పిల్లలను ఉద్దేశించి అన్నారు.ఈ పాఠశాలలో చదువుకున్న వారు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని, ఇదే స్కూల్లో తాను చదువుకుని చైర్పర్సన్ గా ముఖ్య అతిథిగా హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లూరి రేణుక రాజు, ఆడెపు చంద్రకళ ప్రభాకర్, ఆకుల స్వప్న కృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, ఎంఈవో దూసరఘుపతి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**శంకరపట్నం ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం బస్టాండ్ ఆవరణలో వేసవిలోప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల తహసిల్దార్ కే సురేఖ ప్రారంభించారు. గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు గ్రామ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, వార్డు సభ్యులు గుర్రం కళావతి, మొలంగూరి సదానందం, గొల్లిపెల్లి శ్రీనివాస్, బొజ్జ సుధాకర్, కల్లూరి పోచయ్య, ఎండి మోయిన్, ఆటో యూనియన్ సభ్యులు గొడిశాల సదానందం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**మల్యాల ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
ఓబులాపూర్ గ్రామంలో మరణించిన సింగిరెడ్డి రాజిరెడ్డి మరియు కొండగట్టులో పంజాల మధు వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ పరామర్శించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్,మాజీ జెడ్పిసి రామ్మోహన్ రావు, మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి,మల్లేశం గౌడ్,అనిల్ రెడ్డి,రియాజ్ అంజయ్య, బీరయ్య,మల్లేశంవెంకట్ తదితరులు ఉన్నారు.



# ఇసుక ట్రాక్టర్ పట్టివేత: ఇద్దరిపై కేసు నమోదు



**గన్నేరువరం, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**
తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామం నుండి మంగళవారం రాత్రిపూట అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుకని గన్నేరువరం మండలం పీచుపల్లి గ్రామానికి తరడిస్తుండగా అదే గ్రామంలో ట్రాక్టర్ ని గన్నేరువరం పోలీసులు స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ కోహెడ రాజు, ట్రాక్టర్ యజమాని మంద శేఖర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.

# యువత వికాసం కాదు, యువ ఎదురు చూపులు యువత



**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

యువత కోసం గొప్పగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం, పేరుకి వికాసం, కానీ పనిలో మాత్రం విలంబం 2025లో గొప్పగా ప్రారంభిస్తామని చెప్పిన ఈ పథకం, నిరుద్యోగ యువతకు రూ.3 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇస్తామని హామీ ఇచ్చింది. అప్లికేషన్లు తీసుకున్నారు, లక్షల మంది యువత ఆశలు పెట్టుకున్నారు. కానీ స్టార్ట్ బటన్ మాత్రం ఇంకా ఎవరూ నొక్కలేదు.యువ వికాసం కాదు. యువ ఎదురు చూపులుయువత ఆలోచన బిజినెస్ మొదలుపెట్టాలి. జీవితం మార్చుకోవాలి.ప్రభుత్వం ప్లాన్మం.దు ఆలోచనలే పెట్టుకోండి. అమలు తర్వాత చూసుకుందాం లక్షల మంది అప్లై చేశారు, కానీ ఫలితాలు మాత్రం మండల స్థాయిలో పరిశీలనలో ఉన్నాయి అనే మంత్రం నుంచి బయటకు రావడం లేదు. హామీలు ఫుల్ అమలు హాఫ్ఎన్నికల సమయంలో.యువతకు ఉద్యోగాలు. స్వయం ఉపాధి. ఎన్నికల తర్వాత.త్వరలో ప్రారంభిస్తాం ఇంకొంచెం ఆగండి.సీఎం కూడా .త్వరలో ప్రారంభిస్తాం అన్నార కానీ ఆ త్వరలో అనే పదం క్యాలెండర్లో ఎక్కడ ఉందో ఎవరికీ తెలియడం లేదు. రాజీవ్ యువ వికాసం కాకుండారాజీవ్ యువ వేచిచూడు పథకంఎందుకంట. పథకం స్టార్ట్ అయ్యేలోపు యువత వయస్సే పెరిగిపోతుంది కానీ, వికాసం మాత్రం ఇంకా ఫైల్లోనే ఉంది.ఇకనైనా ప్రభుత్వం యువత భవిష్యత్తు కోసం ఆలోచించి పథకాన్ని త్వరితగతిన అమలు జరిపే విధంగా చూడాలని యువత కోరుకుంటుంది.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు కుమారస్వామి..




గోదావరిఖని, జనంసాక్షి :

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన సమ్మెకు గోదావరిఖని లో సిఐటియు జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించి అనంతరం బస్ డిపో ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తానని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని,కార్మిక సంఘాలను అనుమతిస్తామని అనేక రకాల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను మరిచి రెండున్నర సంవత్సరాలు గడిచిపోయింది. ఈకాలంలో అనేక సార్లు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు ఇవ్వడం, రౌండ్ టేబుల్ సమావేశాలు జరుపడం, నల్ల రిబ్బన్లు,బ్యాడ్జిలు పెట్టడం, ధర్నాలు చేయడం తదితర రూపల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా స్పందించలేదు. చర్చల పేరుతో కాలయాపన చేసింది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. అదేవిధంగా ఎం వీ యాక్ట్ 2019 ప్రకారం విద్యుత్ బస్సుల కొనుగోలు విధానం వల్ల ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయి ప్రైవేటు వాళ్ళ చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని అన్నారు. ఆర్టీసీ సంస్థను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికీ ఆర్టీసీ సంస్థను ప్రైవేటు కార్పొరేట్ సంస్థకు ఎలా అప్పజెప్పాలి అని ఆలోచిస్తూ ఎలక్ట్రికల్ బస్సులను ప్రోత్సహిస్తూ మౌలిక సదుపాయాల పేరుతో కోట్ల రూపాయలు ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పడాన్ని చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ సంస్థను ప్రైవేటుపరం చేయడానికి పూనుకున్నదని చాలా స్పష్టంగా కనబడుతుంది అన్నారు ఈ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని ఎలక్ట్రికల్ బస్సుల కొనుగోలు దగ్గర నుండి మొదలుకొని మెయింటెనెన్స్ మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని ఆర్టీసీ సంస్థకే అప్పచెప్పాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఆర్టీసీ సంస్థల్లోకి కార్మిక సంఘాల అనుమతి లేకపోవడం మూలంగా కార్మికులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్మికులు ఎవరికి తమ బాధలు చెప్పుకోవాలని అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే సమస్యలను సృష్టిస్తున్న పరిస్థితి ఉందని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ మేనిఫెస్టోలో పెట్టిన ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు ఏదైతే ఉందో వాటిని పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు లేదంటే గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గోదావరిఖని బస్ డిపోలో పనిచేస్తున్న కార్మికులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్సీఎల్ సౌజన్యంతో..

- రెండు ట్రాక్టర్లు.. రెండు ఆటో ట్రాలీలు..
- కృతజ్ఞతలు తెలిపిన మేయర్ మహంకాళి స్వామి..




**గోదావరిఖని, జనంసాక్షి :**

ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ ఆర్ ఎఫ్ సి ఎల్ సామాజిక భాధ్యత గా రామగుండం నగర పాలక సంస్థ కు రూ. 30 లక్షల విలువైన రెండు ట్రాక్టర్ లు , రెండు ఆటో ట్రాలీ లు ఇచ్చిననీదుకు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కృతజ్ఞతలు తెలిపారు . రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ యూనిట్ హెడ్ ఎస్. కె. జిందాల్ ట్రాలీలతో సహా రెండు ట్రాక్టర్ లు ( స్వరాజ్ 735 ఎఫ్ ఇ మోడల్ ) , రెండు ఆటో ట్రాలీ లను ( మహేంద్రా సూపర్ క్యారీ ) నగర పాలక సంస్థకు అప్పగించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ రామగుండం నగరం పూర్తిగా ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత ప్రాంతమైననీదున కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద మున్సిపల్ కార్పొరేషన్ కు మరింత సహకరించవల్సిన అవసరం ఉందని అన్నారు. తాము లేఖ రాసిన విధంగా మరో వెయ్యి వీధి దీపాలు కూడా ఇవ్వాలని కోరారు. లాభాల ప్రకారం ఐదు నుండి పదకొండు కోట్ల రూపాయలు సి ఎస్ ఆర్ కింద కేటాయించాల్సి ఉందని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థకు పూర్తి స్థాయిలో తాము సహకరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ).రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ , ఆర్ ఎఫ్ సి ఎల్ జి ఎం ( ఓ అండ్ ఎం ) శ్రీ ప్రేమ్ కుమార్, సీనియర్ మేనేజర్ ( సి ఎస్ ఆర్ ) వెంకట్ రెడ్డి , కంపనీ అధికారులతో పాటు కార్పొరేటర్లు కొలని కవిత , వడ్లూరి రవి , నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల వద్ద కూల పెత్తనం?

**ముత్తారం జనంసాక్షి :**

(ముత్తారం)పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పని కూలీల వద్ద కుల పెత్తనం జరుగుతుందని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో (ఓఉఔఖీఇఉూ) క్షేత్రస్థాయిలో జరిగే పనుల వద్ద “కూల పెత్తనం అనేది ఒక సామాజిక పరిపాలనాపరమైన సమస్యగా మారుతూ. సామాన్య కూలీలకు అందాల్సిన హక్కులను కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లు గుప్పెట్లోకి తీసుకోవడం జరుగు తుందని గ్రామా లలో అంటున్నారు.పని ప్రదేశంలో ఫీల్డ్ అసిస్టెంట్,సాధారణంగా మేట్లు రాజకీయ పలుకుబడి ఉన్నవారు ఇతర కూలీలపై ఆధిపత్యం చలాయించడం జరుగు తుందని ఫీల్డ్ అసిస్టెంట్, మెట్ లకు అనుకూలంగా ఉండేవారికి తేలికపాటి పనులు ఇచ్చి, ఇతరులకు కష్టమైన పనులు కేటాయించడమే కాకుండా పని ప్రదేశాలకు తమ కుల స్తులు సమయపాలన పాటించకపోయిన పర్వాలేదు కాని నిజమైన ఇతర కూలీలు కొద్దీ పాటి సమయం ఆలస్యం అయిన వారిపైన ఫీల్డ్ అసిస్టెంట్,మెట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే నిజంగా నిజాయితీగా కష్టపడే పేద కూలీలకు సరైన కూలి అందడం లేదని ఆరోపిస్తున్నారు.గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించాలనే పథకం ఉద్దేశం పక్కదారి పట్టి, మధ్యవర్తులు లాభ పడతారని. ఈ గ్రామీణ ఉపాధి హామీ పనిని కేవలం డబ్బులు సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకోవడం వల్ల పనులు నామమాత్రంగా జరుగుతాయి ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జూలపల్లి నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన దత్తు ప్రసాద్

**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**

జూలపల్లి మండల తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన దత్తు ప్రసాద్ ను అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, కీచులాటపల్లి సర్పంచ్ మెండే తిరుపతి, ఉప సర్పంచ్ లు ఆవుల శ్రీనివాస్, దాడి మనోహర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులకే పొందాలి

**డబుల్ బెడ్ రూమ్ పై తక్షణమే ఎంక్వయిరీ చేపట్టి**

**అర్హులైన ఇండ్ల పంపిణీ చేయాలి**

**బిమాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు**

**గంభీరావుపేట ఏప్రిల్ 22(జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై విజిలెన్స్ అధికారులు విచారణకు వెళ్లొచ్చిన మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ తన నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడబుల్ బెడ్ ఇండ్లలో అర్హులకే ఇండ్లు అందాలి అనర్హులను వెంటనే గుర్తించి వారిపై చర్యలు చేపట్టాలని నిరుపేద కుటుంబాలకు ఇండ్లు అందాలని తెలిపారు గతంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఆలస్యంగా కొంతమందికి అర్హులకు కాకుండా అనర్హులకు మాత్రమే ఇండ్లు పంపిణీ జరిగినట్టు నా దృష్టికి వచ్చిందని, దీని విషయంలో ప్రెస్ మీట్ పెట్టి అవినీతికి పాల్పడిన వారిని పై చర్యలు తీసుకోవాలని తెలిపానని అన్నారు విజిలెన్స్ అధికారులకు విచారణ చేపట్టారని దాని విషయంలో ఎవరు తప్పు చేసినా కఠినంగా శిక్షించాలని కోరాను అప్పటి అధికారులు , విచారణ చేసినప్పటికీ అనర్హులకు ఇల్లు అందించాలని ఆలస్యంగా నాకు తెలిసిందని ,మండల కేంద్రంలోని ఎస్సీ బీసీ కాలనీలో 244 ఇండ్లు మంజూరు కాగా 206 ఇల్లు లబ్ధిదారులకు కేటాయించగా మిగతా 38 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఖాళీగా ఉండగా.. వాటిలో అనర్హులు చేరి నివాసం ఉంటున్నారు, వీటిపై విచారణ కొరకు నన్ను విజిలెన్స్ అధికారులు పిలిచారని, అట్టి విషయంలో పూర్తిగా విజిలెన్స్ అధికారులకు సహకరిస్తానని



ఎంత పెద్ద మొత్తం వారైనా తప్పు చేస్తే కఠినంగా శిక్షించాలని అధికారులకు తెలిపానని వెల్లడించారు , అర్హులైన వారికే ఇల్లు అందాలని అనర్హులకు ఇల్లు అందుకే కఠినంగా శిక్షించాలని, డిమాండ్ చేశారు,



## దివ్యాంగులు స్వయం ఉపాధి పొందాలి

**గన్నేరువరం, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** దివ్యాంగుల అందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యూత్ ఫోర్ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా 8 మండలాల ఇన్చార్జి మోరే కృష్ణ అన్నారు. గన్నేరువరం మండల కేంద్రంలోని యూత్ ఫోర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ కేంద్రంలో బుధవారం దివ్యాంగులకు స్వయం ఉపాధి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గన్నేరువరం మండలంలోని చిన్న చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద దివ్యాంగులను గుర్తించి వారికి వారి ప్రతిభకు తగ్గట్లు వ్యాపారంలో రాణించేలా చేయూతనివ్వాలన్నారు. అర్హులైన 24 మంది దివ్యాంగులకు ఉచితంగా స్వయం ఉపాధి పరికరాలను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పాశం ఎల్లయ్య, ట్రైనర్ శివరాత్రి శారద,దివ్యాంగులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మండ్ల గృహప్రవేశం



**మల్లాపూర్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)** మల్లాపూర్ మండలం వాల్గొండ తండాలో ఇస్లావత్ జయరాం దంపతులకు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసారు. పేద ప్రజలకు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోకుండా నిజం కావాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని జువ్వాడి నర్సింగరావు అన్నారు. పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరంసోత్ సురేష్, కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూంద్ర శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కోటగిరి ఆనంద్, ఎండీ జమాల్, రవి, వికాస్, కిరణ్, భరత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన

సిరికొండ ఏప్రిల్ 22(జనం సాక్షి ).

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గె గారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారిని ఉగ్రవాదులతో పోల్చడం అత్యంత దుర్మార్గమైన, అవమానకరమైన వ్యాఖ్య.దేశాన్ని ప్రపంచ వేదికపై గౌరవస్థానంలో నిలబెట్టిన నాయకుడిపై ఈ విధంగా మాట్లాడటం పూర్తిగా ఖండించదగ్గది. ఇటువంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి.ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, దేశ ప్రజలకు మరియు ప్రధాని గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని గట్టిగా డిమాండ్ చేస్తూ, సిరికొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మల్లిఖార్జున ఖర్గె గారి దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,బాబురావు దర్పల్లి, రంజిత్ రెడ్డి, నవీన్ మరియు మండల బి జె పీ యువ నాయకులు పాల్గొన్నారు.





## ప్రతి చిన్నారి సమతుల్య జీవనశైలి వైపు దారితీయడమే ఐసిడిఎస్ లక్ష్యం ఐసిడిఎస్ ఈవో వనిత

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బాకూర్‌పల్లి తండా గ్రామంలో బుధవారం గర్భవతులకు శ్రీమంత కార్యక్రమాలు జరుగగా ఐసిడిఎస్ ఈవో వనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐసిడిఎస్ ఈవో వనిత పాల్గొని మేకల పూజితకు శ్రీమంతం నిర్వహించారు. వనిత మాట్లాడుతూ ఈ నెల 9 నుండి 23 వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు సమతుల్య జీవనశైలిపై వనిత అవగాహన కల్పించారు. స్క్రీన్ టైమ్ అధికంగా ఉంటే కలిగే హానికర ప్రభావాలు వివరించాలన్నారు. తల్లిదండ్రుల పాత్రపై ప్రత్యేకంగా చర్చించాలన్నారు. సేఫ్ డిజిటల్ హ్యాబిట్స్ అవగాహన, వయస్సుకు అనుగుణంగా స్క్రీన్ టైమ్ పరిమితులు వివరించాలని, భోజనం సమయంలో, నిద్రకు ముందు మొబైల్ వినియోగం నివారించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉండాలన్నారు. వీడియో సందేశాల ప్రసారం స్క్రీన్‌టైమ్ హానులపై వీడియోలు ప్రదర్శించాలని, సురక్షిత వినియోగంపై సందేశాలు పంచాలని, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చదువడం, కథలు చెప్పడం, ఆటలు ఆడించడం ప్రోత్సహించాలని, కుటుంబంతో కలిసి సమయం గడపడంపై దృష్టి పెట్టాలన్నారు. తల్లిదండ్రులతో అవగాహన సమావేశాలు నిర్వహంచాలన్నారు. పిల్లల అభివృద్ధిలో సమాజ పాత్ర వివరించాలన్నారు చర్చల్లో పిల్లలను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఫోటోలు, వీడియోలు తీసి గ్రూపుల్లో అప్లోడ్ చేయాలన్నారు. తల్లిదండ్రులతో తిరిగి సంప్రదించి మార్పులు పరిశీలించాలన్నారు. చిన్నారుల మానసిక, శారీరక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని స్క్రీన్ వినియోగాన్ని పర్యవేక్షించాలని, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. మనందరం కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఐసిడిఎస్ ఈవో వనిత కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు జయశ్రీ, ఎంఎల్‌హెచ్ శిల్ప, అంగన్వాడీ టీచర్ కరికే వనిత, ఆశా వర్కర్ జల్లి తార, ఐసిపిఎస్ భార్గవి, ఉపాధ్యాయులు వనజ, శ్రీజ, చిన్నారుల తల్లులు మమత, దేవవ్వ, రాజవ్వ, నర్సవ్వ, పూజిత, అనితలు పాల్గొన్నారు.

## ఈత సరదా విషాదంగా మారకూడదు

**ఎస్ఐ కే. రాహుల్‌రెడ్డి**



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో వేసవి కాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు, యువకులు ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువల వద్దకు వెళ్లవద్దని బుధవారం ఎస్ఐ కే. రాహుల్‌రెడ్డి అన్నారు. పిల్లలు, యువకులు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఈ క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరగుతుందన్నారు. కుటుంబ సభ్యులు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదని, ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ఏదైనా అనుకొని సంఘటన జరిగినట్లయితే తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎస్ఐ రాహుల్‌రెడ్డి సూచించారు.



## పేద యువతీ వివాహానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామంలోని పేదింటి యువతి వివాహానికి గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజు బుధవారం 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. కడు నిరుపేద కుటుంబానికి చెందిన జహెరా పెద్దకూతురు వివాహం ఉండగా వారి బీద పరిస్థితి తెలుసుకొని తనవంతు సహాయం అందించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి తన వంతు సహాయంగా 5వేలు రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రోడ్డ రామచంద్రం, పంతంగి మల్లయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

## టిఎస్‌యూటిఎఫ్ కు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీనామా



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22, (జనంసాక్షి) :** టిఎస్‌యూటిఎఫ్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శి అడేపు శివకుమార్ బుధవారం తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. టిఎస్‌యూటిఎఫ్ సంఘానకి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గత 6 నెలలుగా జిల్లా కమిటీలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా రాష్ట్ర, జిల్లా ప్రధాన బాధ్యుల వ్యవహార శైలికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్నసిరిసిల్ల జిల్లా కార్యదర్శి పదవికి, సంఘ ప్రాథమిక సభ్యత్వానికి ఆడేపు శివకుమార్ రాజీనామా చేసినట్లు తెలిపారు.

### జూలపల్లి తహసిల్దార్ గా దత్తు ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

**- అభినందనలు తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** జూలపల్లి మండల నూతన తాసిల్దార్ గా దత్తు ప్రసాద్ పదవి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మండల ప్రజాప్రతినిధులు తాసిల్దార్ దత్తు ప్రసాద్ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఇందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా"ధరిత్రి" దినోత్సవం

చిగురుమామిడి ఏప్రిల్22(జనంసాక్షి): ప్రపంచ ధరిత్రి ఉత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ప్రపంచ భూమి దినోత్సవం"ఘనంగా జరుపుకోవడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎర్త్ అండ్ ఎన్విరాన్మెంట్ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్రంలోని ఎన్జీఆర్ఐ లో పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ అబ్బే బన్సల్ గారి సహకారంతో విద్యార్థులకు వ్యాసరచన,డ్రాయింగ్,క్విజ్ , స్లొగన్స్ కాంపిటీషన్స్ తో పాటు మొక్కల పెంపకం, ఇందుర్తి గ్రామంలో "భూమిని కాపాడండి-వృక్షాలను పెంచండి"అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. జిల్లా కన్వీనర్ గా వ్యవహరిస్తున్న శ్రీ బి.ఓదెలు కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను తగ్గించడం పర్యావరణాన్ని రక్షించడం అలాగే భూమి మనకు కల్పిస్తున్న అవకాశాల యొక్క గొప్పదనాన్ని వివరించడం జరిగినది. తదుపరి విద్యార్థిని,విద్యార్థులు "ధరిత్రీ" దినోత్సవాన్ని పురస్కరించుకొని




అద్భుతంగా ప్రసంగించడం జరిగినది. ప్రధానో పాధ్యాయులు , మండల విద్యాధికారి శ్రీమతి జయప్రద పర్యావరణ మన పంచభూతాలను ఏ విధంగా కాపాడుకోవాలి వనరులు మనకు ఏ విధంగా ఉపయోగపడతాయి ప్రకృతి వనరులు లేకపోతే మన భవిష్యత్తు అగమ్య గోచారం అట్టి ప్రకృతిని పరిరక్షణకు ఎలా పాటుపడాలో వివరించడం జరిగినది. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు మెమంటోస్, మెడల్స్,పెన్నులుతో పాటు అందరికీ స్వీట్ పంపకం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తిరుపతి,మంజుల, వేణు,ఎస్వీఆర్ చారి,ఓదెలు కుమార్,మాధవి,పవన్ కుమార్,శ్రీదేవి సబిత,సూర్య ప్రకాష్, నిహారిక, సత్యనారాయణ మునిందర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా టీవీఎస్ ఎక్సెల్ నడిపితే చర్యలు

## ◆140 వాహనాల సీజ్..◆ ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి..

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా టీవీఎస్ ఎక్సల్ వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సిబ్బంది నిఘా పెట్టారు. ?ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని 140 వాహనాలను తాత్కాలికంగా నిర్బంధించి, ఎంవీ యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులకు పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి హెచ్చరించారు. పట్టణంలో రహదారి భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ట్రాఫిక్ ఏసీపీ స్పష్టం చేశారు.




# మల్లికార్జున్ కార్గే దిష్టిబొమ్మ దహనం

**చొప్పదండి ,ఏప్రిల్ 22 (జనంసాక్షి):** భారత ప్రధాని నరేంద్ర మోడీని ఉగ్రవాది అని వాక్యాలు చేయడంపై నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే దిష్టిబొమ్మను పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బిజెపి పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మొగిలి మహేష్ మాట్లాడుతూఅఫ్జల్ గురువును జి అని, హఫీజ్ సయ్యద్ ఓసామా బిన్ లాడెన్ ను గారు అని సంబోధించే కాంగ్రెస్ నాయకులకు మోడీ తీవ్రవాదిగా కనిపించడంలో ఆశ్చర్యమేమీ లేదని విమర్శించారు.బాలాకోట్ , ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్ వైఖరిని అల్వాన్ సమయంలో చైనా ప్రభుత్వాన్ని ఉటంకిస్తూ పత్రికా ప్రకటనలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టినప్పటికీ తీవ్రవాదులకు వత్తాసు పలకడం మానుకోవడం లేదని ప్రజాస్వామ్యతంగా ఎన్నికైన భారత దేశ ప్రధానిని టెర్రరిస్ట్ గా వ్యాఖ్యానించిన కాంగ్రెస్ అధ్యక్షుడు లష్కరి తోయిబా పరిభాషలో మాట్లాడుతున్నారని ,రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మల్లికార్జున్ వైఖరి పై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ కి స్థానం లేదని అర్థమైన కాంగ్రెస్ నాయకులు మతి చలించి మాట్లాడుతున్నారని, రేపో మాకో కాంగ్రెస్ దుకాణం మూసుకోవడం ఖాయమని దుయ్య బట్టారు.దేశంలో సమర్థవంతమైన ప్రతిపక్షం ఉండాలని ప్రజలు కోరుకుంటే కాంగ్రెస్ పార్టీ తీవ్రవాద సంస్థలకు అధికార ప్రతినిధిగా మారిపోవడం విచారకరమని ఇప్పటికైనా విద్యార్థులు యువజనలు మేధావులు కాంగ్రెస్ అధిష్టానం వైఖరిని అర్థం చేసుకొని ఆ పార్టీని విడనాడాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యం, జిట్ట కుమార్ ,సంగ నరేష్ ,కొమ్ము రమేష్ , ఎడ్ల సురేష్ , చల్ల అనుష్ , తోట కొటెష్, శివశంకర్, బద్ధనపల్లి రాజేందర్, కాయిత సాయి , అమరగొండ తిరుపతి, పెంచికల రమాదేవి ,విలాసగరం అంజయ్య , మడిపల్లి రాజు , దామోదర్ రెడ్డి, దొంతిసారపు సంపత్,ముదిగంటి దుశాంత్ రెడ్డి , రాపెల్లి శ్రీనివాస్, జాగిరి రాజేందర్, ఎగుర్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**గన్నేరువరం, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రంతో పాటు చొక్కారావుపల్లె, చాకలివానిపల్లె, పారువెల్ల, మాదాపూర్, హన్మజీపల్లె, గోపాల్ పూర్, గ్రామాలలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, గన్నేరువరం గ్రామ సర్పంచ్ రంగనవేణి లచ్చినర్సు, మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిర్వాకుడు మాతంగి అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటి సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, జిల్లా నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, మాజీ ఉపసర్పంచ్ బూర వెంకటేశ్వర్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ నాయకులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

## ◆ధాన్యం సెంటర్ల వద్ద టార్పాలిన్ తప్పనిసరి..

## ◆ మండలంలో అధికారులు సంయుక్త తనిఖీలు చేయలన్న కలెక్టర్ చిత్రా మిశ్రా

**చిగురుమామిడి ఏప్రిల్22(జనంసాక్షి):** యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని,రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం పీచుపల్లి,లంబాడిపల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను,ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగరావు, డీఎం రజనీకాంత్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగాకలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు,నీడ వంటి వసతులు కల్పించాలని అన్నారు.అకాల వర్షాల కారణంగా ఎటువంటి నష్టమూ వాటిల్లకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అన్ని కేంద్రాల్లో తూకం,తేమయంత్రాలు సరిగ్గా పనిచేసేలా చూడాలని,ఎక్కడైనా మరమ్మతులకు గురైతే వెంటనే మరొకటి ఏర్పాటు చేయాలని అన్నారు.ఎండ తీవ్రత దృష్ట్యా వీలైనంత మేర ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు.రైతులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మెడికల్ కిట్లు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఏఎన్ఎం సేవలు అందుబాటులో ఉండాలని అన్నారు.గత ఏడాది కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా ధాన్యం కొనుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తూ ప్రస్తుత యాసంగి కొనుగోళ్లకు అదేవిధంగా సన్నద్ధం కావాలని సూచించారు.మండల ప్రత్యేక అధికారులు, రెవిన్యూ,సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని,కొనుగోళ్ల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సమన్వయంతో కొనుగోలు పూర్తయిన ధాన్యం త్వరితగతిన మిల్లింగ్ కోసం వెళ్లేలా చూడాలని, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా ధాన్యం కుప్పలు, రికార్డులు పరిశీలించి,సిబ్బందికి పలు సూచనలు చేశారు.యంత్రంతో ధాన్యంలోని తేమశాతం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని డీసీఎస్వోను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచులు కాటం సంపత్ రెడ్డి, పీచు సత్యనారాయణ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి,ఉపసర్పంచ్ దెంచనోజు సదాచారి, డీసీఎంఎస్ సెంటర్ నిర్వాహకులు ఇనుగాల కిష్టారెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,వార్డు సభ్యుడు నల్లాల మధుసూదన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మైనారిటీ గురుకుల విద్యార్థుల అద్భుత ఫలితాలు అభినందనీయం

◆ విద్యార్థులు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలి ◆ కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మైనారిటీ గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అభినందించారు.జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు విద్యార్థులతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఫలితాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఫలితాలు జిల్లాకు గర్వకారణ మని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి విద్యార్థిని వారి ఫలితాల గురించి అడగగా, విద్యార్థులు తమ మార్కులను వివరించారు. శ్రీ శాంతి 482/500,షీబా 480/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. చంద్ర వైష్ణవి 491/500 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి, (టీ జీ ఎమ్ ఆర్ ఈ ఐ ఎస్) 1వ స్థానం పొందినట్లు పేర్కొన్నారు. కె. హర్షిత 485/500 మార్కులు సాధించగా, సువర్ణ రాణి 943/1000, నస్రీన్ 891/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. లక్ష్మీ ప్రసన్న 981/1000 మార్కులతో (టీ జీ ఎం ఆర్ ఈ ఐ ఎస్) లో 2వ స్థానం పొందినట్లు, అఖిల 973/1000 మార్కులు సాధించినట్లు చెప్పారు. శివ సంజన మరియు శ్రీ హర్షిత ఇద్దరూ 455/470 మార్కులు సాధించగా, నిదా కౌనిన్ 990/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. మనోగ్న 436/440 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించగా, రిమ్షా 964/1000 మార్కులు సాధించినట్లు వివరించారు.విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు రాష్ట్ర స్థాయిలో కూడా మంచి గుర్తింపు తీసుకువచ్చాయని కలెక్టర్ తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ప్రోత్సాహం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు ,పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం



◆ కలెక్టర్ కోయ శ్రీ హర్ష
◆ మే -14న లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక చేయబడునులి
◆ 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
2026-27 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మే 7 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.మూడవ తరగతిలోలి లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు.ఐదవ తరగతిలోలి గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను మే 07 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి మే 14న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9502664044, 9959914511 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# తుర్కలమద్దికుంట ప్రాథమిక పాఠశాలకి లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆద్వర్యంలో పోర్టబుల్ మైక్ సెట్ బహుకరణ



**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి వారి ఆర్థిక సహాయంతో తూర్కలమద్దికుంట ప్రాథమిక పాఠశాలకి 10,000/- రూపాయల విలువచేసే పోర్టబుల్ మైక్ సెట్ బహుకరించడం జరిగింది.పెద్దపల్లి మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య,లయన్ గంట్ల రాంచంద్ర రెడ్డి ,లయన్ తాళ్ల నరేందర్ తమ గ్రామ పాఠశాల కి పోర్టబుల్ మైక్ సెట్ అవసరం ఉందని లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించిన క్లబ్ సభ్యులు వెంటనే స్పందించి 10,000/- రూపాయల విలువచేసే పోర్టబుల్ మైక్ సెట్ ని లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సభ్యుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజులత కి మరియు గ్రామ వంస్థలకి అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ బోడకుంట రాంకిషన్ మాట్లాడుతూ లయన్ సభ్యులు ఉదార స్వభావంతో పోర్టబుల్ మైక్ సెట్ ని అందించడం అభినందించదగ్గ విషయమని గతం లో కూడా స్కూల్ బేస్డ్ ఆక్టివిటీస్ చేయడం జరిగింది.లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఒక మంచి సేవా కార్యక్రమం చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇలాగే మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలనీ అన్నారు. ఈకార్యక్రమం లో పాఠశాల ఎచ్ ఎం మంజుల లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ రాంకిషన్ బొడకుంట,సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ,డిస్ట్రిక్ట్ మైక్రో మెంబెర్ లయన్ జయపాల్ రెడ్డి,సీనియర్ మెంబెర్ లయన్ కావేటి రాజగోపాల్,లయన్ గంట్ల రాంచంద్ర రెడ్డి ,లయన్ ముత్యాల రాజయ్య,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు రూ.9 వేల సామగ్రి వితరణ

◆ గ్రామ సర్పంచి రేకుల జ్యోతి చేతుల మీదుగా అందజేత

**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కేతిపల్లి మహేందర్ రెడ్డి 8 ప్లాస్టిక్ కుర్చీలు, అదే గ్రామానికి చెందిన విశ్రాంత పీజిహెచ్ఎం నార్ల వెంకయ్య 4 గోడ గడియారాలు,ఉపాధ్యాయుడు కరుణాకర్ 6 అద్దాలను పంపించగా, గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతి రఘు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. ఇటీవల నూతనంగా నిర్మితమైన పాఠశాల భవనాల్లో కుర్చీలు,గోడ గడియారాలు,అద్దాలను అమర్చుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య వారి సహకారం కోరగా,వారు వెంటనే స్పందించి రూ. 9 వేల విలువైన ప్లాస్టిక్ కుర్చీలు, గోడ గడియారాలు, అద్దాలను పంపించారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ గోడ గడియారాలు, అద్దాలు చక్కటి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం)అని అన్నారు.గోడ గడియారాలతో సమయాన్ని చూసుకోవడమే కాకుండా ఎలా తెలుసుకోవాలో పిల్లలకు నేర్పిస్తామన్నారు. పిల్లలు అద్దాల్లో చూస్తూ మాట్లాడడం,అభినయించడం ప్రాక్టీస్ చేస్తారన్నారు. మిర్రర్ ఇమేజ్ ని అద్దంలో చూసి అవగాహన చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పిల్లల సౌకర్యం కోసం పాఠశాలకు ప్లాస్టిక్ కుర్చీలు, గోడ గడియారాలు, అద్దాలను అందజేసిన దాతలకు ఆయన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి రేకుల జ్యోతిరఘు,నాయకులు ముస్కు మధుకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,మంద శ్రీవాణి,ఎడ్ల స్రవంతి, గోపిశెట్టి సుప్రియ, పిల్లల తల్లిదండ్రులు కొమ్ము నరేష్, ముస్కు సంపత్,కుమారస్వామి,మొత్కూరి మానస,కొమురయ్య,పిల్లలు,పలువురు పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారి (హైవే) పరిసర గ్రామాల్లో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

\- డీపీఓ, డీఎల్పీఓలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
రాజీవ్ రహదారి (హైవే) వెంట ఉన్న గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, రోడ్డు పక్కన ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాజీవ్ రహదారి గర్రెపల్లి నుండి రామగుండం వరకు రోడ్డు పక్కన ఎక్కడా చెత్త వేయకుండా నిరంతరం శుభ్రత నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హైవే వెంట ఉన్న గ్రామాలు రోడ్డు పక్కల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహించాలని, గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు పక్కన చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జడ్పి సీఈఓ నరేందర్,సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ పెద్దకర్మకు హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న వార్డు ఆఫీసర్ శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా, బుధవారం వారి స్వగ్రామంలో జరిగిన పెద్దకర్మ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు, కందునూరి కుమార్, ఈర్ల శేఖర్, తదితరులు హాజరై శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటానని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ హామీ ఇచ్చారు.

# రైతును రాజుగా చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు
- చివరి ఆయా కట్టు వరకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదే
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు

**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
ఓదెల మండలంలోని గుండ్లపల్లి , కనగర్తి, మడక, పోత్కపల్లి, శానగొండ, బాయమ్మపల్లి, ఇందుర్తి, గుంపుల మరియు గూడెం గ్రామాల్లో బుధవారం సింగిల్ విండో సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్బంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో పెద్దపల్లి నియోజకవర్గంలో వరి ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడంతో పాటు మద్దతు ధరకు రైతుల ధాన్యమును కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల రైతులు వేసవిలో సాగునీరు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఈ నియోజకవర్గంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల రైతులకు సాగునీటికి గడ్డి పొసంత ఇబ్బంది కూడా రానీయలేదు అన్నారు. ప్రస్తుతం రైతులు ఇక నీరు మాకు వద్దు అంటున్నారు అన్నారు. రైతుల పంటల విషయంలో గాని, వరి ధాన్యం కటింగ్ విషయంలో గాని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాను అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా 40 కిలోలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మూడు నుంచి పది కిలోల వరకు వరి ధాన్యం కటింగ్ చేసి రైతుల పొట్ట కొట్టారు అన్నారు. ప్రస్తుతం తాను ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు వరి ధాన్యం కటింగ్ లేకుండా మిల్లులకు ధాన్యం అందించడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతం రైతులు హార్వెస్టర్ వరి పంట కోస్తున్నప్పుడు ఫ్యాన్ కొంచెం ఎక్కువగా పెట్టి తాలు, చెత్త రాకుండా చూసుకోవాలి అన్నారు. పొత్కపల్లిలో మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రం నడుస్తుందని ఓదెలలో కూడా మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత రైతులు పేర్కొన్నారని తప్పకుండా సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తారు అన్నారు. ఓదెల మండలంలో 2024 - 2025 లో సన్నవడ్లకు 6 కోట్ల 67 లక్షల రైతులకు బోనస్ వచ్చిందని, అదేవిధంగా 2025 - 2026 సంవత్సరంలో సన్న వడ్లకు రైతులకు 13 కోట్ల 52 లక్షల బోనస్ రావడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తానని మోసం చేసింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గార్లు తొమ్మిది రోజులలోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా ఎకరాకు 6000 చొప్పున రైతులకు ఇవ్వడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వం రైతులు మొక్కజొన్న పండిస్తే ఆ పంటలు కొనలేదని ప్రస్తుతం మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంట కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొంటుంది అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పు చేసిన అప్పులకు అసలు, వడ్డీ కడుతూ రైతులకు రైతు బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ తో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు రైతు బోనస్ ఇవ్వడంతో



సీడ్ కంపెనీలు రైతుల పండించిన సీడ్ వరి ధాన్యమునకు క్వింటాలకు రెట్టింపు ధర ఇస్తూ హార్వెస్టర్ కటింగ్, బెరుకులు వేరడం, పంటకు కొట్టే మందులకు కూడా సీడ్ కంపెనీలే భరిస్తున్నాయి అనడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బోనస్ ఇవ్వడమే ఎందుకు నిదర్శనం అన్నారు. ప్రస్తుతం రైతులకు సాగునీరు ఇబ్బందులు లేకుండా ఎకరంకు 40 బస్తాల నుంచి 60 బస్తాల పంట పండిస్తున్నారు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని కెసిఆర్ మాటలన్నీ అబద్ధాల మూటలే అన్నారు. ప్రభుత్వమునకు సూచన చేయవలసిన కెసిఆర్ అభండాలు వేస్తే ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 25 లక్షల 42 వేల రైతులకు 20 వేల కోట్ల పైన రైతు రుణమాఫీ చేసింది అన్నారు. గత బిఆర్ఎస్ పరిపాలనలో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో సాగునీరు అందక పంటలు ఎండి పశువులు మేసే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో ఈ రెండు సంవత్సరాల మూడు మాసాలలో తాను ఎమ్మెల్యేగా రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ సాగునీరు పుష్కలంగా అందిస్తున్నాను అన్నారు. ప్రస్తుతం పంటలు బాగా పండి ఇక సాగునీరు మాకద్దు అంటూ రైతులే స్వయంగా చెప్పడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉండి వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి, మార్కెట్ చెర్మన్ కూర మల్లారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్, సుమన్ రెడ్డి, రజినీకాంత్,పలు గ్రామాల సర్పంచ్లు, మార్కెట్ డైరెక్టర్లు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 140వ మే డే వారోత్సవాలు జయప్రదం చేయండి

### కార్మిక వర్గానికి ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీకడారి సునీల్ పిలుపు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
140వ మే డే వారోత్సవాలు పెద్దపెల్లి జిల్లాలో విజయవంతం చేయాలని ఊరు.ప్రతి పల్లెలో చికాగో అమరవీరులను స్మరిస్తూ వారి చిహ్నంగా ఎర్ర జెండాలు ఏర్పాటు చేసుకోవాలని. సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలో గ్రామసర్పంచ్ చిలుక స్రవంతి సతీష్ గార్లతో జెండా నిర్మాణ స్థల సేకరణ సందర్శించి మేడే ఘనంగా జరపాలని కార్మికులకు కడారి సునీల్ పిలుపునిచ్చారు. 1886లో పనిగంటలు తగ్గించాలని పని భద్రత కల్పించాలని బానిసత్వం నుండి విముక్తి చేయాలని జరిగిన వీరోచిత పోరాటంలో బ్రిటిష్ పోలీస్ మూకల తుపాకీ తూటాలకు నేలకొరిగిన కార్మికుల రక్తంలో ముంచి ఎత్తిన జెండా ఎర్రజెండా వారిని స్మరించుకోవడానికి మే ఒకటవ తేదీన అన్ని గ్రామాల్లో పట్టణాల్లో కంపెనీ కార్ఖానాల్లో లేబర్ అడ్డాలలో ఎర్ర జెండాలు ఎగిరేసి వారికి జోహార్లు అర్పించి వారిని స్మరించుకోవడం జరుగుతుందన్నారు. నేడు మతోన్మాద శక్తులు ఆనాటి త్యాగాల తో వచ్చిన హక్కులను కాలరాచివేయాలని 44 లేబర్ కోడ్లను నాలుగు కోడ్లుగా కుదించి కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టివేయాలని చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయడానికి కార్మిక వర్గం వీరోచిత పోరాటాలకు సిద్ధం కావాలని కడారి సునీల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూసాల శ్రీనివాస్ రావుల లచ్చయ్య, శంకరయ్య ,రవి, అప్పల మల్లయ్య నేదురి చందు,అప్పాల రాజ కొమురయ్య ,ఏదుల్ల శంకరయ్య ,సుద్దాల మల్లేష్, మేకల రాజ కొమురయ్య, అన్నారం సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాములపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడిఓ

**ఎలిగేడు,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
ఎలిగేడు మండలశీ రాములపల్లి గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడిఓ) వై.భాస్కర్ రావు గ్రామం లో పర్యటించి సమస్యలపై అరాతీశారు. ముందుగా ఎస్సీ కాలనీ లో ఉన్న నీటి సరఫరా సమస్య గుర్తించి చేపట్టవలసిన మరమ్మత్తు పనులను అధికారులకు సూచించారు. గ్రామంలో ఎక్కడెక్కడ త్రాగునీటి సమస్యలు ఉన్నాయో సర్పంచ్, కార్యదర్శి లని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డిఎంఎఫ్టీ పథకం ద్వారా మంజూరు అయిన సిసి రోడ్డు నిర్మాణ పనిని ప్రారంబించారు. నర్సరీ నిర్వహణ, ఉపాధిహామీ పథకం కూలీలను పెంచుట వారికి పని ప్రదేశంలో కల్పించే సౌకర్యం ల గురించి, కూలీలకు పూర్తి వేతనం అందించడం, పారిశుధ్య నిర్వహణ ,వీధి దీపాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ గురించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్, ఉపసర్పంచ్ విద్యాలత విజయ్, వార్డు సభ్యులు తిరుపతి,జి.శృతిసంపత్, కోట సందీప్,రాజ్కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



### చెరువు నుండి నీరు పోయే ధోనీ నిర్మాణం కోసం

## ఇరిగేషన్ అధికారుల పరిశీలన

### స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్

**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రైతుల పంట పొలాల కోసం చెరువు నుండి నీరు పారే ధోనీ (కాలువ/తూము) శిథిలావస్థకు చేరి ఆయకట్టు రైతులకు పెద్ద సమస్య గా మారిందని సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ కు ఇటీవల వినతిపత్రం అందజేశారు. సకాలంలో స్పందించిన ఇరిగేషన్ ఏ ఈ లు శివ, పవన్ బుధవారం ధోని (కాలువ) ను సర్పంచ్ తో కలిసి పరిశీలించారు.ధోనీ పునరుద్ధరణ ,రోడ్డు డ్యాం నిర్మాణం చేసి ప్రక్కకు కాలువ నిర్మిస్తే బాగుటుందని నీటి పారకం అలాగే దారి ఏర్పాటు అయ్యే అవకాశం ఉంటుందని సర్పంచ్ వివరించారు.దీనివల్ల రైతులకు, ప్రక్క గ్రామం మూలసాల కు వెళ్లేందుకు కూడా సులువు అవుతుందని తెలిపారు. ధోనీ నిర్మాణం కోసం సకాలంలో స్పందించిన ఇరిగేషన్ అధికారులకు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ ఉన్నారు.



# సుల్తానాబాద్ మున్సిపల్ లో భగ్గుమన్న కాంగ్రెస్ వర్గ విభేదాలు

**◆ సొంత పార్టీ ఫ్లెక్సీ లే కత్తులతో ధ్వంసం చేసిన వైనం**

**◆ కాంగ్రెస్ ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ,ప్రభుత్వ విప్ విజయ రమణారావు, జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్**

**◆ సుల్తానాబాద్ మున్సిపల్ లో ఏం జరుగుతోంది?**

**◆ నాయకుల తీరుతో మండిపడుతున్న ప్రజలు**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :** మున్సిపల్ లో వర్గ విభేదాలు భగ్గు మన్నాయి. మున్సిపల్ ప్రజలు ఒక్కింత అసహానానికి గురవుతున్నారు. పెద్దపల్లి రాజకీయాలలో సుల్తానాబాద్ మండలం మొదటి నుండి ముఖ్య భూమిక పోషిస్తుంది. రాజకీయాలను శాసించాలన్న రాజకీయంలో చక్రం తిప్పాలన్న సుల్తానాబాద్ మండలమే కీలకం. గతంలో నుండి, ఈ మండలం పెద్దపెల్లి నియోజకవర్గం లో అనేకమార్లు వర్గ విభేదాలకు నిలయంగా మారి, పెద్దపెల్లి రాజకీయాలను శాసించిన ఆనవాళ్లు ఉన్నాయి. పార్లమెంట్ నుండి మొదలుకొని ఎమ్మెల్యే, కిందిస్థాయి పదవుల వరకు ఏది శాసించాలన్న సుల్తానాబాద్ మండలమే క్రియాశీలకం. పెద్దపెల్లి రాజకీయాలు ప్రస్తుతం సజావుగా సాగుతున్న తరుణంలో అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో, ఒకేసారి సుల్తానాబాద్ లో వర్గ పోరుకు ప్రజా ప్రతినిధులు ఆజ్యం పోశారు. ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి స్వర్గీయ బీసీ నేత పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు తనయుడు బిరుదు రాధాకృష్ణ కు మున్సిపల్ చైర్మన్ గా పట్టం కట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత అంతటి అన్నయ్య గౌడ్ కుటుంబం నుండి చైర్మన్ పదవి ఆశించినా,వారిని ప్రక్కన బెట్టి, ఇచ్చిన మాట ప్రకారం బిరుదు రాధాకృష్ణ కు చైర్ పర్సన్ గా అవకాశం ఇచ్చి తన మాటకు విజయ రమణారావు కట్టుబడి ఉండి నిలబెట్టుకున్నారు. ఇటీవల జరిగిన, మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 12 , బిజెపి 1, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి 1, బి ఆర్ ఎస్ 1, గెలుపొందగా, పూర్తిస్థాయి మెజార్టీతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికలను నిర్వహించగా, ఎమ్మెల్యే స్వయంగా ఎన్నికలలో పాల్గొని బిరుదు రాధాకృష్ణ ను చైర్మన్ గా, వైస్ చైర్ పర్సన్ గా సీనియర్ కాంగ్రెస్ నేత జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సతీమణి మాజీ సర్పంచ్, అంతటి పుష్పలత ను వైస్ చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. అంతా సవ్యంగా జరిగిపోయింది. కానీ పరిపాలన మొదలై ఆరు నెలలు గడవకముందే,సుల్తానాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ లో వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గు మన్నాయి. వైస్ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో మొదటి నుండి 7 వ వార్డు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ కు ఇస్తారని అందరూ ఊహించినా, ప్రజా ప్రతినిధులు, చివరికి మొండి చేయి చూపించి, వైస్ చైర్పర్సన్ గా అంతటి పుష్పలత వైపే మొగ్గు చూపారు. అంతా బాగానే ఉన్నా, ఈ తరుణంలో అంతటి అన్నయ్య గౌడ్ ఇలాంటి ఆందోళనకు గురికాక, ఇచ్చిన పదవిని తన సతీమణికి కట్టబెట్టారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కనుసన్నల్లోనే ఈ తతంగం అంతా జరిగింది. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు ఇంత చొరవ తీసుకొని కాంగ్రెస్ పార్టీని మున్సిపల్ పై జెండా ఎగరవేసినా కానీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల లో మాత్రం ఏమాత్రం మార్పు రాలేదు. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, ఎన్నిక యుద్ధం రగులుతూనే ఉంది. సొంత అధికార పార్టీ నేత జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు తోపాటు, రామగుండం ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని, సుల్తానాబాద్ మినీ ట్యాంక్ బండ్ శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేయడానికి, స్థానిక చెరువు కట్ట వద్ద కట్టిన ఫ్లెక్సీని, కాంగ్రెస్ పార్టీకి చెందిన, ఇతర ప్రజాప్రతినిధులే, ఇతర ప్రాంతాల, వ్యక్తులను పిలిపించి కత్తులతో ఫ్లెక్సీని ధ్వంసం చేస్తున్నారని, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత వర్గం స్వయంగా వెళ్లి అడ్డుకునే దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పార్టీలో రగులుతున్న విభేదాలు ఏమిటో ఈ సంఘటన ద్వారా అర్థం అయింది. ముఖ్యమంత్రి మంత్రులకు ప్రభుత్వ విప్ లకు కూడా కనీస మర్యాద ఇవ్వకుండా, సొంత కాంగ్రెస్ పార్టీ నేతలే ఇలాంటి నీచమైన సంస్కృతికి పాల్పడుతున్నారని మరో వర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది మండల కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో చర్చాంశ నీయమైంది. కాంగ్రెస్ పార్టీలో కనీస క్రమశిక్షణ లేని పార్టీగా, జాతీయ పార్టీకి నైతిక విలువలు లేకుండా పోయాయన్న విమర్శలు తలెత్తుతు న్నాయి. ఇంత జరిగినా కాంగ్రెస్ పార్టీలో కనీసం సంఘటన పట్ల స్పందించిన నాయకుడు లేకుండా పోయారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, ప్రచారం చేయడంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోటా పోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే, వాటిని అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నాయకులు కార్యకర్తలు



సంక్షేమ పథకాల కోసం పనిచేస్తారన్న భావం ప్రజల్లో లేకుండా పోయిందన్న విమర్శలు ఉన్నాయి. సుల్తానాబాద్ ఊర పెద్ద చెరువును ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా తీసుకొని మినీ ట్యాంక్ బండ్ గా మార్చేందుకు కోట్లాది రూపాయలతో ఓవైపు అభివృద్ధి చేస్తుంటే,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యంగా ఉండి ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు అభివృద్ధి సంకేతాలు తీసుకు వెళ్లాల్సింది పోయి, నీచమైన, దుర్మార్గమైన, సంస్కృతికి ఆజ్యం పోస్తూ ఫ్లెక్సీల రూపంలో వర్గ విభేదాలకు దిగడం, కత్తులతో సొంత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రి, ప్రభుత్వ విప్, జిల్లా అధ్యక్షులు ఉన్న ఫ్లెక్సీ పై కక్ష పూర్వకంగా వ్యవహరించడం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఎలాంటి ఐక్యత భావం ఉన్నదో అర్థం అవుతుంది అని మున్సిపల్ ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత స్థానిక పోలీస్ స్టేషన్ లో సొంత కాంగ్రెస్ పార్టీ చెందిన ప్రజాప్రతినిధులపై ఫిర్యాదు ఇచ్చినట్లు సమాచారం. ఫ్లెక్సీలు చించి వేస్తున్న సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఇరు వర్గాలను శాంతింప చేసి ఘటన స్థలం నుండి పంపించి వేయడం పలు విమర్శలకు తావిచ్చింది. ఈ సంఘటనపై పలువురు ప్రజలు, ఫ్లెక్సీల రాజకీయం ఏమిటంటూ, బహిరంగంగానే వాక్యానిస్తున్నారు. ఏది ఏమైనా జాతీయ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు, ముదిరి, మున్సిపల్ పరిపాలన ఎటువైపు సాగుతుందని పలువురు మున్సిపల్, మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, పార్టీ పరువు పోకుండా చూసుకోవలసిన బాధ్యత ఉందని పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలు నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉంటుందన్న పదానికి ఈ ఫ్లెక్సీ ధ్వంసమే ఉదాహరణగా పలువురు చెప్పుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉంటున్న పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఎలాంటి క్రమశిక్షణ చర్యలకు పూనుకుంటారో వేచి చూడాలి మరీ!!!

# నేటి బాలలే రేపటి పౌరులు

**- ఆ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత మనందరిది**

**- ఐతరాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :** మండలం లోని, ఐతరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో బుధవారం,గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వార్షిక పరీక్షలు పూర్తి చేసుకొని పై తరగతులకు వెళుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ దీకొండ భూమేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని ఆ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత మనందరిది అని ఇది కేవలం ఉపాధ్యాయుల బాధ్యతే అనుకుంటే పొరపాటు అని ,అందుకు సమాజం సహకరించినప్పుడే మంచి పౌరులను ఉపాధ్యాయులు తయారు చేయగలరు అని , గ్రాడ్యుయేషన్ డే అంటే ఏదో యూనివర్సిటీల్లో విద్యను పూర్తి చేసుకున్న వాళ్లకు ,అమెరికా తదితర విదేశాల్లో విద్యను పూర్తి చేసుకున్న పిల్లలకు తల్లిదండ్రులు జరిపే కార్యక్రమంగా మనం ఇంతకాలం చూశామని, ఆ పిల్లలకు ఇచ్చే స్ఫూర్తే మన పాఠశాల ఉపాధ్యాయులు మన చిన్నారులకు వైబహావోపేతంగా నిర్వహించడం గొప్ప విషయం అని , సెంటర్ ఫర్ స్క్వేర్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఇటీవలే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఒక సర్వే నిర్వహించింది అని అందులో పెద్దపల్లి జిల్లా ముందజలో ఉన్నది అని , అందులో మన పాఠశాల జిల్లాలో టాప్ 5 లోపు ఉండడం మనకు గర్వకారణం అని , అందుకు ఉపాధ్యాయులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్న అని,ఇదే స్ఫూర్తి రాబోవు విద్యా సంవత్సరం లో కొనసాగించాలని కోరారు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రజని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో గర్రెపల్లి కాంప్లెక్స్ హెచ్ ఎం కవిత, గ్రామ ఉప సర్పంచ్ దాసరి మదుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, వి తిరుపతి రెడ్డి , ఎన్ శ్రీలత , వెంకట స్వామి, తిరుపతి రావు, అంగన్ వాడి ఉపాధ్యాయులు డి శ్రీలత , ఎ మాదవి , ప్రి ప్రయిమరి పాఠశాల ఉపాధ్యాయురాలు కె అనూష ,పేరెంట్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు

**కెజిబివి స్పెషల్ ఆఫీసర్ మోతేస్వప్న**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :** 56వ ప్రపంచ ధరిత్రి దినోత్సవంను పురస్కరించుకొని భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో బుధవారం,అవర్ ఫ్లవర్, అవర్ ప్లానెట్,2026 థీమ్ తో ఘనంగా విద్యార్థులకు రకరకాల కార్యక్రమాలు,వివిధ పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యము వలన గ్లోబల్ వార్మింగ్ పెరిగి భూమి వేడెక్కుతుందని, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ వలన వాతావరణ మార్పులకు కారణమవుతుందని భూ కాలుష్యం వలన మానవజాతికి ముమ్ముందు ముప్పు పెరుగుతుందని,వీటన్నింటినీ నివారించడానికి పునరుద్ధరించబడే వనరులను ఎక్కువగా వినియోగించాలని, చెట్లను పెంచాలని, భూ కాలుష్యానికి కారణమయ్యే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. ధరిత్రీ దినోత్సవం గురించి విద్యార్థినులకు అవగాహన కలిగించుటకు సేవ్ ఎర్త్, సేవ్ ఎనర్జీ,అంశం పైన వ్యాస రచన పోటీలు, చిత్రలేఖన పోటీలు,నినాదాల పోటీలు, పదజాల పోటీలు, పద్య రచన, నాటిక ప్రదర్శన, పాటల పోటీలు, నృత్య ప్రదర్శనలు, విత్తన బంతుల తయారీ, బట్ట సంచుల పంపిణీ,మానవహారం ,చెట్లు నాటడం, ర్యాలీ, ప్రకృతి ప్రతిజ్ఞ వంటి వినూత్న పోటీలు, కార్యక్రమాలను నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. భూ రక్షణ అందరి బాధ్యత,చిన్నతనం నుండి ప్రకృతి పట్ల ప్రేమను కలిగి ఉన్నచో ముమ్ముందు భూమిని కాపాడుకోగలుగుతారని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మోతే స్వప్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ,కో ఫ్రెండ్లీ టీచర్ కె.లక్ష్మీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హిందూసమ్మేళన సభ ను విజయవంతం చేయాలి



**ఎలిగేడు,ఏప్రిల్ 22(జనంసాక్షి) :** హిందూసమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవాని రామలింగేశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి వారు పిలుపునిచ్చారు. ఈ నెల 26వ తేదీన ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్ లో నిర్వహించే కార్యక్రమానికి హిందూ భాంధవులు చిన్న పెద్ద తేడా లేకుండా ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమ వివరాలతో కూడిన కరపత్రాలను భుధవారం ఆవిష్కరించారు. ఆదివారం జరిగే కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని భవాని రామలింగేశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఎలిగేడు మండలం వారు కోరారు.

## ఘనంగా చిన్నబొంకూర్ పాఠశాల వార్షికోత్సవం

**హాజరైన మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :** మండలంలోని చిన్నపంకూర్,ఎంపీ యూపీఎస్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని నిష్ణాతులైన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని వీరిని ఆదరించి ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా, గ్రామ సర్పంచ్ అబ్బోజు బ్రహ్మాచారి సునీత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం అన్నివిధాల సహకరిస్తామని,పాఠశాలలో అంకిత భావంతో పనిచేస్తున్న కిషన్ సార్ సేవలను కొనియాడారు. పాఠశాల వార్షికోత్సవంలో గ్రామంలోని చెరుకు రామ్ రెడ్డి, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు సుచేత,ఇదే పాఠశాలలో పనిచేస్తున్న స్తున్న ఉపాధ్యాయుడు సుధాకర్, పేరెంట్స్ అబ్బోజు సతీష్ పాఠశాలలకు విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,నాటక ప్రదర్శన అల్లరించాయి. ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ ఆకుల కిషన్,శ్రీధర్ కుమార్,స్వప్న కుమారి,పరమేష్ పాల్గొన్నారు.

# బోధన్ ఉమ్మడి మండలంలో ఒకే ఒక్కడు

- ఫిర్యాదు ఇచ్చేందుకు ఇబ్బందులు పడుతున్న బాధితులు
- అన్ని శాఖలు వేరైనా పోలీస్ శాఖ మాత్రం కాలేదు
- డైనమిక్ సీపీ హయాంలోనూ అదే పరిస్థితి
- ఆరోపణలకు కేంద్ర బిందువుగా మారిన వైనం

**బోధన్, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :** బోధన్ ఉమ్మడి మండలంకు సంబంధించి ఒకే ఒక్క పోలీస్ స్టేషన్ ఉండడంతో మంజీర పరివాహక ప్రాంత గ్రామాల నుండి ఏదైనా సంఘటన జరిగితే బోధన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వాలంటే బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే అధికారులపై సైతం పలు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయనే పుకార్లు సైతం ఉన్నాయి. కాగా జిల్లా సీపీ సాయి చైతన్య డైనమిక్ సీపీగా పేరు సంపాదించినప్పటికీ బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటులో మాత్రం తగినంత దృష్టి సాధించకపోవడంలో గల ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని సాలూర మండల ప్రజలు అనుకుంటున్నారు. మంజీర తీరా ప్రాంత గ్రామాలు ఏ ఫిర్యాదు చేయాలన్నా సుమారు 10 నుండి 13 కిలోమీటర్లు ప్రయాణం చేసి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో తమ ఫిర్యాదును అందించాల్సి ఉంటుంది. దాంతో సంఘటన జరిగిన వెంటనే సమాచారం ఇచ్చేందుకు మరియు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చేందుకు సైతం గంటలు తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని సాలూర మండల ప్రజలు తమ ఆవేదనను వెలబుచ్చుతున్నారు. గతంలో సాలూర క్యాంపులోని ప్రభుత్వ పాఠశాలను బోధన రూరల్ పోలీస్ స్టేషన్ గా మార్చేందుకు అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినప్పటికీ ఆ విషయాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు మర్చిపోవడం విస్మయానికి గురి చేస్తుందని చెప్పవచ్చు. అయితే ప్రస్తుతం ఆ ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకొని ఖాళీగానే ఉండడం గమనార్హం. సాలూర నూతన మండలంలో అన్ని శాఖల అధికారులు సాలూర మండల పరిధిలో పనిచేస్తున్నప్పటికీ ఒక పోలీసు శాఖ మాత్రం బోధన్ ఉమ్మడి మండలాలకు పనిచేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ఆరోపిస్తున్నారు. బోధన్ మండల పరిధిలో 26 గ్రామాలు సాలూర మండల పరిధిలో 12 గ్రామాలు ఉండడంతో పోలీసు అధికారులకు సైతం తమ విధులు కత్తి మీద సాము అన్నట్లు తయారైందని చెప్పవచ్చు. అదేవిధంగా రెండు మండలాలకు ఒకే ఒక్క అధికారి ఉండడంతో ఆడిందే ఆట.. పాడిందే పాట అన్న చందంగా మారిందనే ఆరోపణ సైతం లేకపోలేదు. ఉమ్మడి మండలంలో అధికంగా అక్రమ ఇసుక రవాణా, మొరం దందా కోట్లల్లో వ్యాపారం కొనసాగుతుంది. అంతేకాకుండా పేకాట సైతం జోరుగా కొనసాగుతుంది. అయితే ఇప్పటివరకు పోలీసులు తూతూ మంత్రంగా అప్పుడు అప్పుడు దాడులు నిర్వహించి అమాయక కిందిస్థాయి అక్రమ రవాణా దారులను పట్టుకున్నప్పటికీ పెద్ద స్థాయిలో బడా వ్యాపారులను పట్టుకున్న దాఖలాలు లేవనే ఆరోపణలు సైతం లేకపోలేదు. అక్రమ ఇసుక రవాణా, మొరం రవాణ విషయంలోనే ఇప్పటివరకు సాలూర మండలంలో ఇద్దరు ముగ్గురు తహసీల్దార్ లు బదిలీ అయిన విషయం ప్రతీ ఒక్కరికి తెలిసిందే. అయినప్పటికీ అటు పోలీసు అధికారులు గానీ ఇటు రెవెన్యూ అధికారులు కానీ అక్రమ ఇసుక రవాణాను పకడ్బందీగా అరికట్టే విధంగా చర్యలు తీసుకున్న సందర్భం లేదు. అక్రమ ఇసుక రవాణా రాత్రి పగలు లేకుండా ఆటోలు, ట్రాక్టర్లు, టిప్పర్లతో రోజు వందలాది వాహనాలు వెళుతున్నప్పటికీ ఈ విషయంలో పోలీసులు మాత్రం పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని చెప్పవచ్చు. అయితే బోధన్ ఉమ్మడి మండలం కు ఒకే ఒక్క పోలీస్ అధికారి ఉండడంతో పరిస్థితి ఈ విధంగా మారిందని ఈ విషయంలో జిల్లా సిపి సాయి చైతన్య ప్రత్యేక చొరవ తీసుకొని సాలూర మండలంకు ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సాలూర మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో జిల్లా సిపి ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



## ఎమ్మెల్యే ఆదేశాలతో వంతెన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**ఎడపల్లి, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :** పులి చెరువు కింద ప్రవహించే వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఇబ్రహీంపూర్ రైతుల వినతి మేరకు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ వెంకటేష్ వంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్ ఆధ్వర్యంలో ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఇబ్రహీంపూర్ రైతులు వంతెన నిర్మాణం గురించి అధికారులకు వివరించారు. వాగులో నీటి ప్రవాహం అధికంగా వస్తుందని అందువల్లి లో కాజ్ వే నిర్మాణం సరిపోదని రైతులు అధికారులకు వివరించారు. కుదిరితే పెద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. అయితే వాగుపై పిల్లర్ల రూపంలో వేసి ఇరువైపుల ఎత్తు చేస్తే నీటి ప్రవాహాన్ని తట్టుకుంటుందని ఆ మేరకు ప్రణాళికలను రూపొందించి ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి అందించడం జరుగుతుందని పంచాయితీ రాజ్ డిప్యూటీ ఈఈ వెంకటేష్ స్పష్టం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్, పీఆర్ ఏఈ జాబెర్, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఇబ్రహీంపూర్ రైతులు జనగం మోహన్ రెడ్డి, కంజర్ వినాయక్ రాజు, కంజర్ సత్యనారాయణ, కందగట్ల అంబయ్య, కరణం శంకర్ రావ్, బంజ కామప్ప, రాజరెడ్డి, పడిదం కృష్ణ రెడ్డి, బట్టు రమేష్, పెరుగు రమేష్, కంచరి రమేష్, చెరుకు రమేష్, బట్టు పవన్, జనగం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం తోటే సంపూర్ణ ఆరోగ్యం



**చొప్పదండి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** పోషకాహారంతో నే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని మున్సిపల్ చైర్ పర్సన్ వద్లూరి సరిత, ఐసిడిఎస్ డి డబ్ల్యూ ఓ సరస్వతీలు పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయంలో ఇప్పెనపల్లి శంకరమ్మ జ్ఞాపకార్థం వారి భర్త ఇప్పెనపల్లి చిన్న మల్లయ్య , కుమారుడు మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి దంపతుల సహకారంతో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో చేపట్టిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గర్భవతులు బాలింతలు పిల్లలు అందరూ మంచి పోషకాహారం తీసుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని, గర్భవతులు మంచి పోషకాహారం తీసుకున్నట్లయితే మంచి బరువుతో ఉన్న బిడ్డలను కలుగుతారని, పిల్లలకు బయటపాలు కాకుండా తల్లిపాలు తాగించాలని వివరించారు. చిన్న పిల్లలకు అన్నం తినిపించేటప్పుడు ఫోన్ అలవాటు చేయకూడదని ఇప్పటినుండే పిల్లలకు మంచి పోషకాహారం అందిస్తే మంచి ఆరోగ్యాన్ని అందించిన వారు అవుతారని, అప్పుడు భవిష్యత్తులో పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగుతారని అవగాహన కల్పించారు. అనంతరం 60 మంది గర్భిణీ స్త్రీలకు చీరలు పండ్లు పూలు గాజులు ఇచ్చి సామూహిక శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస, సిడిపిఓ నరసింహారాణి ,మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో వేణుగోపాల్, కౌన్సిలర్లు ముద్దం రాజేశ్వరి, కొత్త సుమలత, కొట్టే సునీత, పోషణ్ అభియాన్ రోమిాల సూపర్వైజర్ మస్రత్, సంతోషిని రేణుక అంగన్వాడి టీచర్లు, మహేష్, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ ప్రభుత్వం

**ముత్తారం,ఏప్రిల్ 22:(జనంసాక్షి)**



అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురుచూసిన రైతు బంధు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి రైతులను మోసం చేశారని ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఇప్పటికే అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఒకే ఒకసారి పెట్టుబడి సాయం అందించి మొండిచేయి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా ముంచిందన్నారు. ప్రస్తుతం రైతుబంధు ఇస్తామని భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరిపల్లిలో ప్రకటించిన సీఎం రేవంత్ కేవలం ఒక్క ఎకరానికి ఇవ్వడం సిగ్గు చేటన్నారు.రైతులందరిని మభ్య పెట్టేందుకు సభ ఏర్పాటు చేశాడని,నమ్మిన రైతులను నట్టేట ముంచాడని మండిపడ్డారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకున్నాడని,వ్యవసాయ సీజన్కు ముందే పూర్తి స్థాయిలో రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆరేనన్నారు.కానీ రేవంత్ రెడ్డి మాత్రం కోతలు పూర్తయ్యే సమయంలో రైతుబంధు ఇవ్వడం,అది రైతులకు పూర్తి స్థాయిలో ఇవ్వక పోవడం అన్యాయమన్నారు.రైతులు సీఎం రేవంత్ తీరును గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## హిందూ సమ్మేళనకరపత్రం ఆవిష్కరణ




**మల్లాపూర్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)** హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ. మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో హిందూ సమ్మేళన సమితి కరపత్రికను ఆవిష్కరించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మం అనగా పరమ అద్భుత జీవన విధానం ఈ జీవన విధానముకు ఆయువుపట్టు మన ఆచారాలు ఆలయాలు సంస్కృతి వివాహ వ్యవస్థ కుటుంబ వ్యవస్థ ప్రస్తుత దారుణంలో మన సనాతన హిందూ ధర్మ వైభవాన్ని చాటి చెప్పడానికి హిందూ సమాజంలో ఐక్యత పెంపొందించడానికి ధర్మ సంరక్షణ దిశగా అడుగులు వేయడానికి హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ పవిత్ర కార్యక్రమంలో సాధుసంతులు ఆధ్యాత్మికవేత్తలు పాల్గొని మనకు దిశా నిర్దేశం చేస్తారని కావున ఇందు బంధువులందరూ సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ ఆశాలు ఉప సర్పంచ్ ప్రణయ్ నార వేణి జనార్ధన్ విష్ణువర్ధన్ రాజు దువ్వ నవీన్ కొండ గణేష్ నాగ శ్రీనివాస్ అందే సత్యం అంజిరెడ్డి శేఖర్ లింగారెడ్డి అంజి రాజ్ లక్ష్మీనారాయణ శ్రీనివాస్ రాము సుదర్శన్ అశోక్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం

**మల్యాల ఏప్రిల్ 22 (జనం సాక్షి):** ప్రధానమంత్రి మోదీని ఉగ్రవాది అంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వాక్యాలకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని అంగడి బజార్లో బిజెపి ఆధ్వర్యంలో ఖర్గే దిష్టి బొమ్మను దహనం చేశారు.కాంగ్రెస్ డౌన్ డౌన్,ఖర్గే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్న కార్గే మంగళవారం మోడీపై ఉగ్రవాది అంటూ వ్యాఖ్యలు చేశారు.బిజెపి నాయకులు వేణు,మల్లేశం,రవి,రమేష్ ఆనందం,గంగారం,రాములు,గౌతమ్



పలువురు నాయకులు పాల్గొన్నారు.